నేడు కేయూకు 'న్యాక్'


కేయూ పరిపాలనా భవనం ఎదుట పచ్చదనం

- నేటి నుంచి కేయూలో బృందం పర్యటన
- ముస్తాబైన వర్సిటీ క్యాంపస్..
- ముగ్గులతో హరివిల్లులు...
- సకల విభాగాలు సర్వ సన్నద్ధం

సెంటర్ స్ప్రెడ్‌లో...

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 మహబూబాబాద్
సోమవారం 28, ఆగస్టు 2017




కబ్జారాయుళ్ల గుండెల్లో భూ కంపం వస్తోంది. ప్రభుత్వం చేపట్టనున్న భూ సర్వే, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాల ఏర్పాటు వంటి అంశాలు వారి వెన్నులో వణుకుపుట్టిస్తున్నాయి. ఈ ఆపద నుంచి బయటపడేందుకు కొంగ్రొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు. కొంతమంది రాజకీయ ముఖ్యులు రైతు సంఘాల సమన్వయ సమితుల్లో అంతా మనవాళ్లే ఉంటే ఇక పూర్తి భరోసా ఉంటుందన్న కోణంలో పావులు కదుపుతున్నారు. ఎక్కడికక్కడే పార్టీ గ్రామ, మండల, జిల్లా నేతలను మచ్చిక చేసుకుని తమ వాళ్లను ఇందులో సభ్యులుగా చేర్పించే ప్రయత్నాలకు తెర తీస్తున్నారు. రైతు కమిటీల ఏర్పాటులో పారదర్శకత లేకుంటే మళ్లీ కబ్జా 'కోట'లో వారే కింగ్‌లవుతారు. సామాన్యులు యథాస్థితిలోనే ఉండిపోతారు. భూసర్వే అసలు లక్ష్యం నీరుగారుతుందని సర్వత్రా ఆందోళన నెలకొంటోంది. దీన్ని సర్కార్ ఏ కోణంలో అధిగమించేందుకు ప్రయత్నిస్తోందో వేచి చూడాల్సిందే.

- ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

కబ్జారాయుళ్ల గుండెల్లో..

భూకంపం





- అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టిస్తున్న ముఖ్యమంత్రి 'భూ సర్వే' ఆదేశం
- రైతు సమితులపై బడా బాబుల నజర్
- బండారం బయటపడకుండా ఉండేందుకు ప్రాతినిధ్యం కోసం పావులు
- అంతా మనవాళ్లే ఉండాలనే యత్నాలు

వివరాలు : 3లో..

ఉప్పొంగిన బొగత..
పోటెత్తిన పర్యాటకులు...



జయశంకర్ జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్దకు పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి బొగత అందాలను ఆస్వాదించారు. జలపాతంలో స్నేహితులు, బంధువులతో కలిసి సందడి చేస్తూ కనిపించారు. వర్షాలకు జలపాతం వరద ప్రవాహంతో ఉప్పొంగి ప్రవహిస్తూ సందర్శకులకు కనువిందు చేస్తోంది. బొగతకు వెళ్లేదారిలో ఉన్న అటవీప్రాంతంలోని ప్రకృతి అందాలను పర్యాటకులు తమ కెమెరాల్లో బంధించుకున్నారు.

- వాజేడు (జయశంకర్ జిల్లా)

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్

- సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి
- రాష్ట్రంలో 25లక్షల ఆర్యవైశ్యుల జనాభా
- ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్
- తొర్రూరులో జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

16

జిల్లాలో కురుస్తున్న వర్షాలు

16 కొత్తగూడలో అత్యధికంగా 62.6 మిల్లీ మీటర్లు

వర్సిటీని తరలిస్తే ఊరుకోం

- ఎంపీ కుట్రపై ఎమ్మెల్యేలు స్పందించాలి
- గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకన్ననాయక్

వివరాలు : 2లో..

పురుగుల అన్నం..కుళ్లిన కోడిగుడ్లు..







మరిపెడలో జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు

◄ కుళ్ళి పోయిన అరటి పండ్లు

ముఱిగిపోయిన కోడిగుడ్లు →

240 మందికి 5 మరుగుదొడ్లు..!

నాణ్యమైన భోజనం పెట్టడం లేదంటూ మరిపెడలో గురుకుల విద్యార్థినులు, తల్లిదండ్రుల ఆందోళన

మరిపెడ : నాణ్యమైన భోజనం పెట్టడం లేదంటూ మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల విద్యార్థినులు సుమారు గంట సేపు మరిపెడ- సూర్యపేట జాతీయ రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ భోజనంలో పురుగులు వస్తున్నాయన్నారు. మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆరోపించారు. కుళ్లిపోయిన అరటి పండ్లు, ముఱిగిపోయిన కోడిగుడ్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులంలో మొత్తం 240మంది విద్యార్థినులుంటే కేవలం 5 మరుగుదొడ్లు, 5 మూత్రశాలలే ఉన్నాయన్నారు. దీంతో ఉదయం పూట ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. గురుకుల ఆవరణలోనే పశువులు ఉండడంతో దోమలు విపరీతంగా ఉన్నాయన్నారు. అంతేకాక మహిళా ప్రిన్సిపాల్‌ను నియమించాలని ఆందోళన చేశారు. ఈ విషయం స్థానిక ఎస్సై నరేష్ తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థినులను శాంతపరిచారు.

వర్సిటీని వేరే ప్రాంతానికి తరలిస్తే ఊరుకోం

- ఎంపీ కుట్రపై ఎమ్మెల్యేలు స్పందించాలి
- గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకన్ననాయక్



రిలే నిరహార దీక్షలు చేస్తున్న గిరిజన మోర్చా నేతలు

మహబూబాబాద్ రూరల్ : మానుకోటకు మంజూరైన గిరిజన యూనివర్సిటీని ఎంపీ సీతారాంనాయక్ ములుగుకు తరలించేందుకు కుట్రలు పన్నుతుంటే ఈ ప్రాంత గిరిజన ఎమ్మెల్యేలు డీఎస్.రెడ్యానాయక్, బానోత్ శంకర్‌నాయక్ ఏం చేస్తున్నారని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకన్ననాయక్ ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోనే గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ఈ ప్రాంత ఎమ్మెల్యేలు స్పందించాలని వెంకన్ననాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాలుగో రోజుకు చేరినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి గిరిజన విశ్వవిద్యాలయం కేటాయించిందని, రాష్ట్రంలోనే అత్యధిక గిరిజన జనాభా కలిగిన జిల్లాగా మహబూబాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. మానుకోట జిల్లా పోరాటాల గడ్డ అని, గిరిజన యూనివర్సిటీ వేరే ప్రాంతానికి తరలిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఉద్యమాన్ని ఉధృతం చేసి యూనివర్సిటీని మానుకోటలో ఏర్పాటు చేసే విధంగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. దీక్షలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, జయపాల్ రెడ్డి, చీకటి మహేష్, పూర్ణచందర్, పల్లెకుమార్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలునాయక్, మాలిక్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, జంపాల శ్రీను, నెహ్రూ, వంశీ, అనూష్, వెంకన్న, గండి సీతారాములు, రాధాపటేల్‌లు ఉన్నారు.

మోద్దుగలగూడెం పాఠశాలలో...

సీపీఎస్ ఉపాధ్యాయుల సామూహిక సెలవు



మోద్దుగలగూడెం జడ్పీఎస్ఎస్‌లో సామూహిక సెలవు పెడుతున్న సీపీఎస్ ఉద్యోగులు

కురవి : మండలంలోని మోద్దుగలగూడెం జడ్పీఎస్ఎస్ పాఠశాలకు చెందిన తొమ్మిదిమంది సీపీఎస్ ఉద్యోగులు సామూహికసెలవు పెట్టారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న ఐక్య ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మహబూబాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు పిలుపునిచ్చారు.ధర్నాలో పాల్గొనేందుకు ఈ 9మంది ఉపాధ్యాయులు శనివారం ముందస్తుగా సామూహిక సెలవులు పెట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్‌నాయక్‌కు సెలవుపత్రాలను అందించారు. ఈ సందర్భంగా సెలవు పెట్టిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎస్ టీచర్లు పి.రమ, ఎస్.సుగుణాకర్, ఎం.సునిత, ఎం.సదయ్య, ఎ.సురేష్, బి.రవీందర్, బి.జ్యోతి, జ్యోత్స్న, రమేష్ పాల్గొన్నారు.

'బాలల హక్కులను కాపాడాలి'

తొర్రూరు : అధికారులు బాలల హక్కులను కాపాడాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు మంగళపల్లి రామచందర్ కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో జంజిరాల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో బాల బాలికలపై లైగింక దాడులు పెరిగిపోవడంతో పాటు బాల్య వివాహాలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాలలతో వెట్టిచాకిరి పనులు చేయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి బాలల హక్కులను కాపాడాలన్నారు.

డివిజన్ నూతన కమిటీ ఎన్నిక..

బాలల హక్కుల పరిరక్షణ వేదిక తొర్రూరు డివిజన్ నూతన అధ్యక్షుడిగా జంజిరాల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కడియం విశ్వకాంత్, ఉపాధ్యక్షుడిగా తుమ్మల మల్లేశం, సహాయ కార్యదర్శిగా చిదిరాల శ్రీనివాస్, కోశాధికారిగా రాపోలు ప్రవీణ్, గౌరవ సలహాదారుడిగా జంజిరాల మధుసూదన్, బాకీ శ్రీనివాస్, ఉపేందర్, కార్యవర్గ సభ్యులుగా అశోక్, రవి, ప్రేమ్‌కుమార్‌లను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న రామచందర్

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ తొలి

అధ్యక్షుడిగా తక్కెళ్లపల్లి



డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

మహబూబాబాద్ టౌన్ : డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ తొలి అధ్యక్షుడిగా టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, క్రీడాభిమాని తక్కెళ్లపల్లి రవీందర్‌రావు నియామకమయ్యాడు. డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ కె. రంగారావు ఆదివారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా సీనియర్ క్రీడాకారిణి బి.నాగమణి, ఉపాధ్యక్షుడిగా మైలా చంద్రమౌళి, సహాయ కార్యదర్శిగా శివకుమార్, కోశాధికారిగా ఎస్. సుదర్శన్, సభ్యులుగా ఆర్. వీరభద్రం, కరుణ ఉదయ్ వర్మలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు విలేఖరులతో మాట్లాడారు. క్రీడల్లో మానుకోటకు పూర్వ వైభవం తీసుకువచ్చి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే స్టేడియం నిర్మాణం కోసం 18 ఎకరాల భూమిని అధికారులు పరిశీలించారని చెప్పారు. త్వరితగతిన స్టేడియం నిర్మించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కృషి చేస్తానని చెప్పారు. ఇండోర్ స్టేడియం, 400 మీటర్ల ట్రాక్, సింథటిక్ ట్రాక్‌లను సైతం నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

'జంగా' సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



జంగారాఘవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

తొర్రూరు(పెద్దవంగర) : మండలంలోని పోచంపల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 30 మంది నాయకుల ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. టీఆర్ఎస్ పాలనలో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ కె.నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్,గోపాల్, పాల్గొన్నారు.

'స్టేషన్' ఉపసర్పంచ్ రాజీనామా..!

కేసముద్రం : వార్డు సభ్యులు తనపై అవిశ్వాసం ప్రకటించినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పదవికి రాజీనామా చేస్తున్నట్లు టీడీపీకి చెందిన స్టేషన్ కేసముద్రం ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ ప్రకటించారు. కేసముద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ తన పదవీ కాలంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడిన దాఖలాలు లేవని, అయినా కేవలం రాజకీయ కోణంలోనే టీఆర్ఎస్‌కు చెందిన వార్డు సభ్యులు తనపై అవిశ్వాసం పెట్టారని ఆరోపించారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ధన, అధికారబలాన్ని అడ్డుపెట్టుకొని వార్డు సభ్యులను క్యాంపుకు తీసుకెళ్లారని ఆరోపించారు. వారి తీరుకు నిరసనగా తానే రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.మహబూబాబాద్ ఆర్డీవోకు తన రాజీనామా లేఖను పంపించినట్లు చెప్పారు. రాజీనామాను అధికారులు ఆమోదిస్తే సోమవారం జరిగే అవిశ్వాస తీర్మాన సమావేశం ఉండబోదని తెలుస్తోంది. మరోవైపు 12 మంది టీఆర్ఎస్ వార్డు సభ్యులతో నియోజకవర్గ స్థాయి నేతలు వరంగల్‌లో రహస్య క్యాంపు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఊహించని విధంగా రఫీయే రాజకీయ చతురతను ప్రదర్శించారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

కబ్జారాయుళ్ల గుండెల్లో

భూ'కంపం'

ఆంధ్రజ్యోతి,మహబూబాబాద్ : నిజాం కాలం నుంచే భూ ఆక్రమణలకు కేంద్ర బిందువుగా మారిన మహబూబాబాద్ ప్రాంతంలో ఇప్పుడు ప్రభుత్వం చేపట్టనున్న క్షేత్రస్థాయి నుంచి భూ సర్వే ద్వారా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాల ఏర్పాటు వెన్నులో వణుకు పుట్టిస్తోంది. అవిభక్త వరంగల్ జిల్లా నుంచి స్వయం ప్రతిపత్తి కలిగిన జిల్లాగా 16 మండలాలతో ఆవిర్భవించిన మహబూబాబాద్‌లో ఇప్పటికీ భూ కబ్జాలకు బ్రేక్ పడడం లేదు. సరికదా.. జిల్లాగా మారిన నాటి నుంచి భూముల ధరలకు రెక్కలు రావడంతో ఎక్కడా సర్కార్ భూమి ఉందో వెతికి మరీ వెలికితీసి ఆ సమీపంలో ఉన్న ప్రైవేట్ భూములను ఎంతో కొంత కొనుక్కుని పక్కనున్న రెవెన్యూ భూములను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారు. కాస్తోకూస్తో ఆయా ప్రాంతాల్లో దర్జా, దర్పం ప్రదర్శించగల పెద్దలుంటే చాలు వారిని మచ్చిక చేసుకుని అవసరమైతే వాటా లిస్తామని సెటిల్ చేసుకుంటూ భూ దందాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. జిల్లా పోలీస్‌యంత్రాంగం ఇటీవలి కాలంలో అక్రమ దందాలపై ఉక్కుపాదం మోపుతున్న క్రమంలో భూకబ్జాల వైపు దృష్టి సారించలేకపోతోంది. సివిల్ కేసుల్లో తలదూర్చవద్దన్న ఆంక్షలతో ఏం చేయలేకపోతున్నామని పోలీసులే చేతులెత్తేస్తున్నారు. అంతేకాదు ఈ మేరకు నోటీస్ బోర్డులను స్టేషన్‌ల ముందు ప్రదర్శిస్తూ భూ తగదాలు తమ వద్దకు తేవద్దంటూ స్పష్టం చేస్తున్నారు. దీంతో మరింత కబ్జాకోరులు మరింత పెట్రేగిపోతున్నారు.

మానుకోటలో నిజాం కాలం...

2876.7చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో 131520 హెక్టార్ల అటవీ ప్రాంతంతో ఏర్పడిన మహబూబాబాద్ జిల్లాలో 287 రెవెన్యూ గ్రామాలుండగా 231 గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చెందుతున్నాయి. వాస్తవానికి నిజాం కాలంనాటి సర్ఫేకాస్(నిజాం సొంత జాగీర్) భూములే ప్రస్తుత రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూములుగా గుర్తింపు పొందుతున్నాయి. దేశ స్వాతంత్ర్య అనంతరం సర్ఫేకాస్ భూములు రెవెన్యూ రికార్డుల్లో చేరిపోయాయి. ఆతర్వాత క్రమంలో తెలంగాణ ప్రాంతంతో పాటు మానుకోట పరిసరాల్లో వామపక్ష పార్టీలు బలపడ్డాయి. పేద ప్రజల పక్షాన నిలబడి భూ ఆక్రమణలతో వారికి నిలువ నీడ, గూడు, కల్పించాలని ఆందోళన ఉద్యమాలు చేపట్టాయి. ఆపై పోడు భూముల పోరాటానికి నక్సల్ పార్టీలు తెర తీశాయి. క్రమంగా ఖమ్మం, నల్గొండ, వరంగల్ సరిహద్దు సుమారు 250 గ్రామాల పరిధిలో విస్తరించిన మానుకోట పాత తాలూకాలో పేదల కాలనీలు ఆవిర్భవించాయి. భూ పోరాటాల ఉధృతి పెరగడంతో ఆ భూములకు ప్రభుత్వమే పట్టాలిస్తూ వచ్చింది. మహబూబాబాద్ ప్రాంతంలోని భూస్వాములు తమ ఆధీనంలో ఉన్న భూములను గ్రామీణ రైతులకు విక్రయిస్తూ పెద్దపెద్ద నగరాలకు మకాం మార్చారు. అప్పట్లో కేవలం స్టాంపులు, తెల్లకాగితాలపై ఈ భూముల క్రయవిక్రయాలు కొనసాగాయి. ఇప్పటికీ పట్టదారులుగా భూస్వాముల పేర్లే ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి.

కీలకంగా మారనున్న భూసర్వే...

ఇప్పుడు తెలంగాణ స్వరాష్ట్రంలో భూ సర్వే చేయాలన్న నిర్ణయం అతికీలకంగా మారింది. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి రైతు సంఘాల సమన్వయ సమితులను ఏర్పాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. అదే క్రమంలో గ్రామ కమిటీలో 15 మంది, మండల కమిటీలో 24మంది సభ్యులుగా ఉండడంతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రాతినిధ్యంతో కూర్పు ఉండాలని మొత్తంగా మూడోవంతు మహిళా రైతులు ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని క్షేత్రస్థాయి నుంచి రైతాంగం స్వాగతిస్తోంది. ఇంత వరకు బాగానే ఉన్నా భూ కబ్జారాయుళ్లు మాత్రం తమ బండారం ఎక్కడ బయటపడుతుందోనని వణికి పోతున్నారు. క్షేత్రస్థాయిలో ఆ భూమి ఎవరిదో.. దానిపై హక్కుదారులెవరు..? ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉందో తేలనుండడంతో దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఇప్పటినుంచే ఎత్తుకు పైఎత్తులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారు.

అధికార జెండా అండతో...

జిల్లా కేంద్రంతో పాటు కొన్ని ప్రధాన మండలాలు, ప్రధాన రహదారులపై ఉన్న గ్రామాలలో సుదీర్ఘ కాలంగా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ జెండా అండ పొందుతున్న కొందరు రాజకీయ దళారులు ఇప్పటికే అనేక రెవెన్యూ, లావనీపట్టా భూములు, చెరువు శిఖం భూములాంటివి తమ పేరిట, తమ బంధువులు, అనుచరగణం పేరిట పత్రాలు, పాస్‌బుక్‌లు పొంది అనేక బ్యాంకుల్లో కోట్లాది రూపాయల రుణాలు తీసుకున్నారు. ఒక బ్యాంకు అయితే ప్రస్తుతానికి రూ.రెండుకోట్ల అప్పులు రాబట్టలేని స్థితిలో ఉన్నట్లు సమాచారం.

అంతా మనవాళ్లే ఉండేలా...

ఇప్పుడు భూసర్వేతో అందరి చిట్టా బయటకు వస్తుందని ఆందోళనకు గురవుతున్న బడా బాబులు ఇప్పుడు కొంగ్రొత్త మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ ఆపద నుంచి బయటపడేందుకు ఈ రాజకీయ ముఖ్యులు మళ్లీ కొత్త ఎత్తుగడలతో ముందకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. రైతు సంఘాల సమన్వయ సమితుల్లో అంతా మనవాళ్లే ఉంటే ఇక పూర్తి భరోసా ఉంటుందన్న కోణంలో పావులు కదుపుతున్నారు. ఎక్కడికక్కడే గ్రామ పార్టీ, మండల పార్టీ, జిల్లా పార్టీ నేతలను మచ్చిక చేసుకుని తమ వాళ్లను ఇందులో సభ్యులుగా చేర్పించే ప్రయత్నాలకు తెర తీస్తున్నారు. రైతు కమిటీల ఏర్పాటులో పారదర్శకత లేకుంటే మళ్లీ కబ్జా కోటలో వారే కింగ్‌లవుతారు. సామాన్యులు యథా స్థితిలోనే ఉండిపోతారు. భూసర్వే అసలు లక్ష్యం నీరుగారుతుందని

తండాల్లో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నర్సింహులపేట: డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతీ తండాకు మౌళిక వసతులు కల్పించడమే అంతిమ ధ్యేయమని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ముంగిమడుగు శివారు రేకుల తండాకు నూతనంగా విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి(డీడీయూజీజేవై) పథకంలో తండా శివారు నుంచి తండా వరకు సుమారు రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా లైన్ ఏర్పాటు చేసి తండాకు విద్యుత్ సరఫరా చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, తండాలకు రూ.80 కోట్ల వ్యయంతో విద్యుత్‌ను పూర్తి స్థాయిల్లో పునరుద్ధరించినట్లు తెలిపారు. రూ.60 కోట్ల వ్యయంతో ఎస్సారెస్పీ కాల్వల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రబీ సాగుకు ఎస్సారెస్పీ జలాలతో చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామాలు, తండాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరయ్యాయని, ప్రతీ గ్రామానికి రూ25 లక్షల చొప్పున కేటాయించి దసరా పండుగ వరకు పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ డప్పుకాటి ఉమారాణి కేతయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టేకుల యాదగిరిరెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ మేరుగు సత్యానారాయణగౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు శంకర్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మందుల ఎల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఎం. దేవేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోతు రవినాయక్, ప్రధాన కార్యదర్శి కాలు రవి, ఏఈ యాకయ్య, లైన్ ఇనిస్పెక్టర్ రవీందర్‌రెడ్డి, లైన్‌మన్ మల్సూర్, ఏఎల్ఎం మాలునాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



ముంగిమడుగు రేకుల తండాకు విద్యుత్ సరఫరాను ప్రారంభిస్తున్న రెడ్యానాయక్

వనదేవతలను దర్శించుకున్న భక్తులు



సమ్మక్కతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

మేడారం(జయశంకర్ జిల్లా) : మేడారం సమ్మక్క-సారలమ్మలను ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ముందుగా జంపన్నవాగు వద్దకు చేరుకుని స్నానాలు చేశారు. అమ్మవార్ల గద్దెల వద్దకు చేరుకుని గిరిజన సంప్రదాయం ప్రకారం పసుపు, కుంకుమ, బెల్లం(బంగారం), చీరసారె, పూలు, పండ్లు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బంధు, మిత్రులతో విందు చేసుకున్నారు. సరదాగా గడిపారు. వర్షాలు కురుస్తుండడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగానే దేవాదాయశాఖ ఆధ్వర్యంలో పరదాలను ఏర్పాటు చేశారు.

ముగ్గురు గంజాయి నిందితుల అరెస్ట్

- రూ.50వేల సరుకు స్వాధీనం
- నిందితులు మహారాష్ట్ర వాసులు
- మానుకోట డీఎస్పీ రాజమహేంద్రనాయక్



గంజాయి నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ముగ్గురు గంజాయి నిందితుల అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.50 వేల సరుకును స్వాధీనం చేసుకున్నట్లు మానుకోట డీఎస్పీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. మానుకోట టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం శివారు సాలార్‌తండా వద్ద అక్రమంగా పశువులను తరలించకుండా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు సమీపంలో ఉదయం 8 గంటల ప్రాంతంలో వాహన తనిఖీలు చేస్తుండగా ఓ ద్విచక్రవాహనంపై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తున్నారు. వారి వద్ద తనిఖీలు నిర్వహించగా 10కిలోల ఎండు గంజాయి లభించినట్లు చెప్పారు. సదరు వ్యక్తులను విచారించగా వారు మహారాష్ట్రకు చెందిన వీర్చే విష్ణుబలిషీ, మోరె సరళ సంజీవ్, కురవి మండలం గుజిలీతండాకు చెందిన జాటోతు రాందాస్‌లుగా అంగీకరించారని అన్నారు. సదరు వ్యక్తులను, వారితో పాటు లభించిన 10 కిలోల ఎండుగంజాయిని మహబూబాబాద్ తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి పంచానామా నిర్వహించినట్లు చెప్పారు. కాగా వీరు కురవి మండలం మోద్గుల గూడెం శివారు జుజుర్‌తండాకు చెందిన దారావత్ వీరన్న వద్ద 10 కిలోల గంజాయిని కొనుగోలు చేసి దానిని అమ్మేందుకు మహారాష్ట్రకు తీసుకువెళ్లే క్రమంలో సాలార్‌తండా వద్ద పట్టుబడినట్లు చెప్పారు. కొంతకాలంగా ఇక్కడ నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి అధిక ధరలకు మహారాష్ట్రలో విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. గంజాయి విలువ సుమారు రూ50 వేలు ఉంటుందని తెలిపారు. సదరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. తండాల్లో గంజాయి అమ్మితే చట్టబద్ధంగా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ షేక్ అబ్దుల్ జబ్బార్, టౌన్ ఎస్సైలు కమలాకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

‘రైతు కమిటీలతోనే భూసర్వే చేయించాలి’

కేసముద్రం : గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే రైతు సమాఖ్య కమిటీలతోనే భూసర్వే చేయించాలని అభ్యుదయ కూరగాయల, పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మార్తినేని పాపారావు డిమాండ్ చేశారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు కమిటీల్లో రాజకీయాలకు తావులేకుండా రైతుగా అనుభవం, అవగాహన ఉన్న వారికే స్థానం కల్పించాలని కోరారు. సమావేశంలో ఎలగలబోయిన వెంకన్న, లక్కాకుల సత్యనారాయణ, సంకెపల్లి నారాయణరెడ్డి, ఎలుక రాంరెడ్డి, వేముల వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, నాగయ్య, యాలాద్రి, భిక్షపతి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

‘విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి’


హైదారబాద్‌లో మంత్రి ఈటెల రాజేందర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎస్టీఎఫ్ నేతలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్టీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకల మల్లయ్య కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆదివారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వశిక్ష అభియాన్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు , సీఆర్పీలు, కంప్యూటర్ అపరేటర్లు. మెసెంజర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి. సోమయ్య, జి. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయశక్తి అవసరం

టీమాస్ జిల్లా కన్వీనర్ రాజన్న


సమావేశంలో మాట్లాడుతున్న గునిగంటి రాజన్న

కేసముద్రం : తెలంగాణ సామాజిక అభివృద్ధి కోసం రాష్ట్రంలో అధికార పార్టీకి బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి అవసరమని తెలంగాణ మాస్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ (టీ-మాస్) ఫోరం జిల్లా కన్వీనర్ గునిగంటి రాజన్న అన్నారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలోని 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీలు సామాజిక న్యాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. మహబూబాబాద్‌లో వచ్చేనెల 9న జరిగే ఫోరం జిల్లా ఆవిర్భావ సభకు అన్నివర్గాలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జంగేటి కొమురయ్యాయాదవ్, మందుల కృష్ణమూర్తి, కంటిపూడి అరుణ్‌కుమార్, కేశ్యా, కట్కూరి ప్రేమ్, బాలు, కొత్తపల్లి చంద్రయ్య, నల్ల సూర్య,బొబ్బాలయాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో అన్నదానం


మహబూబాబాద్‌లో శ్రీమహాలక్ష్మీ గణపతి సేవాట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాల వద్ద ఆదివారం మూడోరోజు వేడుకల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. లంబోదరుడికి ప్రీతిపాత్రమైన దూపదీప, నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్రామ థియేటర్ సమీపంలో శ్రీమహాలక్ష్మీ గణపతి సేవాట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్వీ నాగేశ్వర్‌రావు, సోమ శ్రీనివాస్, సోమ వీరన్న, శ్రీరంగం రామారావు, సోమ రాంబాబు, హౌసింగ్‌బోర్డ్ కాలనీలో వాసంశెట్టి లక్ష్మయ్య, పద్మ, వాసంశెట్టి రాజేష్,శ్వేత, కరుణాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వీరారెడ్డి, మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, నర్సిరెడ్డి, శంకరయ్య, శ్రీనివాసరెడ్డి, కట్ల వెంకన్న, బచ్చు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. 26వ వార్డులో కౌన్సిలర్‌లు చౌడవరపు రంగన్న, చలమల నారాయణ, బెదరకోట శ్రీధర్, చల్ల సుధాకర్, బెదరకోట ప్రవీన్, కిశోర్, బాలరాజు, నరేందర్, వెంకటేష్, రాజు, సిగ్నల్ కాలనీలో బండారు వెంకటరమణ, సిరిపురం వీరన్న పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం ఆర్యవైశ్య భవన్‌లో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో చీదరి ఆనంద్, బోనగిరి ఉపేందర్, వోలం సందీప్, కొత్తకొండ యాదగగిరి, సామ ప్రసాద్, తవిడిశెట్టి రవీందర్, తాటికొండ రామారావు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఆదిదేవా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద శ్రీయాగ సహిత శ్రీసుదర్శన నారసింహ హవనము(హోమం) నిర్వహించారు. కార్యక్రమంలో తేరాల శ్రీనివాస్, మడూరి దినేష్, మంచెన శ్రీనివాస్, రావుల మురళి, వోలం రమేష్, తోట మధు, మన్నె శ్రీహరి, తేరాల శ్యాం, ఎమ్డీ.షబ్బీర్ పాల్గొన్నారు.


హౌసింగ్‌బోర్డ్ కాలనీలో పూజలో పాల్గొన్న మహిళలు

సీపీఎస్‌తో ఉద్యోగులకు భద్రత కరువు


సెప్టెంబర్ 1ను చీకటిదినంగా ప్రకటించాలని పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్)తో ఉద్యోగులకు భద్రత కరువైందని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. నాగముని, జి. విజయ్‌కుమార్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ననిర్వహించబోయే చీకటిదినం పోస్టర్‌ను ఆదివారం మహబూబాబాద్‌లో పీఆర్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి సంకా బద్రినారాయణ, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వడ్లకొండ శ్రీనివాస్, జె.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శేషగిరిస్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీరన్న, అశోక్, సురేష్, తిరుపతి, శ్రీను, శ్రీధర్, యుగేందర్ పాల్గొన్నారు

సీపీఎస్ అంతం...జాక్టో పంతం

సీపీఎస్ అంతం..జాక్టో(జయింట్ యాక్షన్ కమిటీ అఫ్ టీచర్స్ అర్గనైజేషన్) పంతం అని జిల్లాలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించి, సీపీఎస్‌ను రద్దుచేయాలని, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా కృషిచేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలను అందచేయాలని నాయకులు సుధాకరచారి, నాగమునీ, జేత్‌రాం తెలిపారు.

గోదాం నిర్మాణంతో తీరనున్న సమస్యలు

గూడూరు: ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో నెక్కొండ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గూడూరు మండలలో నిర్మాణమవుతున్న గోదాంల నిర్మాణంతో రైతుల సమస్యలు తీరనున్నాయి. రూ.1.20 కోట్ల మార్కెట్ కమిటీ నిధులతో చేపట్టిన గోదాం నిర్మాణం మరో నెల రోజుల్లో పూర్తి కానుండగా, ఇదే మండలంలోని అయోధ్యపురం గ్రామంలో చేపట్టిన మరో గోదాం నిర్మాణం పూర్తికావడంతో ఖరీఫ్ సీజన్ రైతుల సమస్యలు తీరనున్నాయని పలువురు భావిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు పడిన సమయంలో పండించిన పంటలు గోదాంల్లో భద్ర పరచుకునే అవకాశం ఉండడంతో పాటు వాణిజ్య పంటలు సరైన గిట్టుబాటు ధర లేని సమయంలో కూడా అందులో భద్ర పరచుకోవచ్చు.


గూడూరులో నిర్మాణంలో ఉన్న గోదాం భవనం

భక్తుల సౌకర్యార్థం బోరుమోటార్ ఏర్పాటు

మహబూబాబాద్ రూరల్ : దర్గా వద్దకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు బోరుమోటర్‌ను ఏర్పాటు చేసినట్లు జడ్పీటీసీ మూలు గుండ్ల వెంకన్న తెలిపారు. మండలంలోని ఈదులపూసపల్లి దర్గాలో ఆదివారం బోరుమోటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ నిధుల నుంచి రూ.లక్ష మంజూరు చేసి మోటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు హలావత్ కమ్లీభావ్‌సింగ్, షఫీయోద్దీన్, వెన్నం లక్ష్మారెడ్డి, ఎండి.హరుణ్, బానోత్ ప్రసాద్, పెండ్యాల శ్రీనివాస్, అప్పారావు, అన్వర్, హరీష్, రెహమాన్, ఉమర్‌ఖాద్రీ పాల్గొన్నారు.

విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలి

డీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మంద శశికుమార్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని వివిధ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్(డీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు మంద శశికుమార్ అన్నారు. మహబూబాబాద్‌లో సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యనభ్యసించేందుకు వివిధ మండలాల నుంచి విద్యార్థినులు రావడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో శ్రీరాం, ఉష, రామకృష్ణ, ఉపేందర్, గణేష్, రాజబాబు పాల్గొన్నారు.

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి


నూతనంగా ఎన్నికైన జాగృతి యువత నియోజకవర్గ, మండల ఇన్‌చార్జిలు

మహబూబాబాద్ టౌన్: బంగారు తెలంగాణ నిర్మాణంలో జాగృతి కార్యకర్తలు భాగస్వాములు కావాలని జాగృతి జిల్లా కన్వీనర్ గునిగంటి కమాలకర్, జాగృతి యువత జిల్లా నూతన కన్వీనర్ గంధసిరి వేణు పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడడంలో జాగృతి ముందు వరుసలో ఉందని చెప్పారు. అనంతరం యువత నూతన జిల్లా కమిటీ, మండల ఇన్‌చార్జిలను ప్రకటించారు. జిల్లా కో కన్వీనర్లుగా అయోన్‌గోయేల్, బిజ్జ సుధాకర్, పంతం సురేందర్, పీఆర్వోగా గుగులోతు రమేష్‌నాయక్, మానుకోట, డోర్నకల్ నియోజకవర్గాల ఇన్‌చార్జిలుగా డీవీ చారి, దుడ్డెలవినోద్ నియామకమయ్యారు. ఈకార్యక్రమంలో మైలాచంద్రమౌళి, పానుగంటి వీరస్వామి, నాగిరెడ్డి, మారిపెల్లి మాధవి పాల్గొన్నారు.

‘రైతు కమిటీలతోనే భూసర్వే చేయించాలి’

కేసముద్రం : గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే రైతు సమాఖ్య కమిటీలతోనే భూసర్వే చేయించాలని అభ్యుదయ కూరగాయల, పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు మార్తినేని పాపారావు డిమాండ్ చేశారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు కమిటీల్లో రాజకీయాలకు తావులేకుండా రైతుగా అనుభవం, అవగాహన ఉన్న వారికే స్థానం కల్పించాలని కోరారు. సమావేశంలో ఎలగలబోయిన వెంకన్న, లక్కాకుల సత్యనారాయణ, సంకెపల్లి నారాయణరెడ్డి, ఎలుక రాంరెడ్డి, వేముల వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, నాగయ్య, యాలాద్రి, భిక్షపతి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

‘విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి’


హైదారబాద్‌లో మంత్రి ఈటెల రాజేందర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎస్టీఎఫ్ నేతలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్టీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకల మల్లయ్య కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఆదివారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వశిక్ష అభియాన్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు , సీఆర్పీలు, కంప్యూటర్ అపరేటర్లు. మెసెంజర్ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డి. సోమయ్య, జి. కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

డీడీలు తీయించారు.. మీటర్లు మరిచారు

దంతాలపల్లి: విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నూతనంగా నిర్మించుకున్న ఇళ్లకు యజామానులు విద్యుత్ కనెక్షన్లు పెట్టుకోలేకపోతున్నారు. మండలంలోని ఆగపేట, రామవరం గ్రామాల్లో రెండు సంవత్సరాల క్రితం నూతన ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ కోసం అధికారులు డీడీలు తీయించారు. నేటికి విద్యుత్ స్తంభాలు, మీటర్లు బిగించక పోవడంతో డీడీలు కట్టినవారు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఆగపేట గ్రామంలోని బీసీ కాలనీ వాసులు డీడీలు తీసి సంబంధిత అధికారులకు అందజేశారు. ఆసమయంలో అధికారులు మూడు విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు తప్పా కనెక్షన్ మరిచారని వారు ఆరోపిస్తున్నారు. రామవరంలో సైతం డీడీలు తీయించి

విద్యుత్ అధికారుల నిర్వాకం

విద్యుత్ సర్వీస్ దూరంగా ఉందనే నేపంతో కనెక్షన్ ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు.

విద్యుత్ స్తంభం సమీపంగా లేకపోవడంతో కిలోమీటర్ల దూరం నుంచి సర్వీసు వైర్లను తీసుకోవస్తున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ అధికారులు గత రెండు సంవత్సరాల నుంచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డీడీలు తీసిన వారికి కనెక్షన్ ఇచ్చి కొత్త మీటర్లను బిగించాలని కోరుతున్నారు.

వైర్లు బింగించేందుకు చర్యలు తీసుకోవాలి

వెంకరాములు, ఎంపీటీసీ ఆగపేట

విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంను వీడాలి. డీడీలు తీసిన లబ్ధిదారులకు స్థంబాలు నాటి వెంటనే పనులు పూర్తి చేయాలి. మూడెళ్లుగా దూరం నుంచి సర్వీస్ వైర్లు తీసుకోరావడంతో ఇబ్బందులు పడుతున్నారు.



సమస్య పరిష్కరించేందుకు కృషి

ఇన్‌చార్జి ఏఈఈ సలుగు లక్ష్మణ్

వినియోగదారులు డీడీలు తీసింది వాస్తవమే కొన్ని అనివార్య కారణాల వల్ల ఆలస్యమయింది. త్వరలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి మీటర్లు బిగించి విద్యుత్ కనెక్షన్ ఇస్తాము. దీన్‌దయాళ్ వారికి సైతం విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం.

వినాయక మండపాల్లో అన్నదానం


మహబూబాబాద్‌లో శ్రీమహాలక్ష్మీ గణపతి సేవాట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని గణేష్ మండపాల వద్ద ఆదివారం మూడోరోజు వేడుకల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. లంబోదరుడికి ప్రీతిపాత్రమైన దూపదీప, నైవేధ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకట్రామ థియేటర్ సమీపంలో శ్రీమహాలక్ష్మీ గణపతి సేవాట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్వీ నాగేశ్వర్‌రావు, సోమ శ్రీనివాస్, సోమ వీరన్న, శ్రీరంగం రామారావు, సోమ రాంబాబు, హౌసింగ్‌బోడ్ కాలనీలో వాసంశెట్టి లక్ష్మయ్య, పద్మ, వాసంశెట్టి రాజేష్,శ్వేత, కరుణాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, వీరారెడ్డి, మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, నర్సిరెడ్డి, శంకరయ్య, శ్రీనివాసరెడ్డి, కట్ల వెంకన్న, బచ్చు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. 26వ వార్డులో కౌన్సిలర్‌లు చౌడవరపు రంగన్న, చలమల నారాయణ, బెదరకోట శ్రీధర్, చల్ల సుధాకర్, బెదరకోట ప్రవీన్, కిశోర్, బాలరాజు, నరేందర్, వెంకటేష్, రాజు, సిగ్నల్ కాలనీలో బండారు వెంకటరమణ, సిరిపురం వీరన్న పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం : స్టేషన్ కేసముద్రం ఆర్యవైశ్య భవన్‌లో శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హోమం నిర్వహించారు. కార్యక్రమంలో చీదరి ఆనంద్, బోనగిరి ఉపేందర్, వోలం సందీప్, కొత్తకొండ యాదగగిరి, సామ ప్రసాద్, తవిడిశెట్టి రవీందర్, తాటికొండ రామారావు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఆదిదేవా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద శ్రీయాగ సహిత శ్రీసుదర్శన నారసింహ హవనము(హోమం) నిర్వహించారు. కార్యక్రమంలో తేరాల శ్రీనివాస్, మదూరి దినేష్, మంచెన శ్రీనివాస్, రావుల మురళి, వోలం రమేష్, తోట మధు, మన్నె శ్రీహరి, తేరాల శ్యాం, ఎమ్డీ.షబ్బీర్ పాల్గొన్నారు.


హౌసింగ్‌బోడ్ కాలనీలో పూజలో పాల్గొన్న మహిళలు

వినాయక సన్నిధిలో సుదర్శన హోమం


తొర్రూరులో వినాయకుని సన్నిధిలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

తొర్రూరు : పట్టణకేంద్రంలోని స్వామివివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం వద్ద ఆదివారం వేదపండితులు వోలేటి యాదగిరాచార్యులు, నంబేరుమాండ్లచార్యులు, రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు. భారీసంఖ్యలో భక్తులు పాల్గొని హోమంలో భాగస్వాములయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హోమంలో పాల్గొనడం వల్ల భక్తి భావం పెరుగడంతో పాటు శుభం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం నాయకులు వజినపల్లి అనిల్, గౌరిశంకర్, హీరధర్, రఘువీర్, కిరణ్, సోమన్న, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగరలో..

మండల కేంద్రంలో సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై పవన్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను భక్తీ శ్రద్ధలతో పాటు శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతిర్మయి సుధీర్, రామచంద్రయ్య శర్మ పాల్గొన్నారు.

గోదాం నిర్మాణంతో తీరనున్న సమస్యలు

గూడూరు: ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న తరుణంలో నెక్కొండ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గూడూరు మండలలో నిర్మాణమవుతున్న గోదాంల నిర్మాణంతో రైతుల సమస్యలు తీరనున్నాయి. రూ.1.20 కోట్ల మార్కెట్ కమిటీ నిధులతో చేపట్టిన గోదాం నిర్మాణం మరో నెల రోజుల్లో పూర్తి కానుండగా, ఇదే మండలంలోని అయోధ్యపురం గ్రామంలో చేపట్టిన మరో గోదాం నిర్మాణం పూర్తికావడంతో ఖరీఫ్ సీజన్ రైతుల సమస్యలు తీరనున్నాయని పలువురు భావిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు పడిన సమయంలో పండించిన పంటలు గోదాంల్లో భద్ర పరచుకునే అవకాశం ఉండడంతో పాటు వాణిజ్య పంటలు సరైన గిట్టుబాటు ధర లేని సమయంలో కూడా అందులో భద్ర పరచుకోవచ్చు.


గూడూరులో నిర్మాణంలో ఉన్న గోదాం భవనం

భక్తుల సౌకర్యార్థం బోరుమోటార్ ఏర్పాటు

మహబూబాబాద్ రూరల్ : దర్గా వద్దకు వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు బోరుమోటర్‌ను ఏర్పాటు చేసినట్లు జడ్పీటీసీ మూలుగుండ్ల వెంకన్న తెలిపారు. మండలంలోని ఈదులపూసపల్లి దర్గాలో ఆదివారం బోరుమోటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ నిధుల నుంచి రూ.లక్ష మంజూరు చేసి మోటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు హలావత్ కమ్లీభావ్‌సింగ్, షఫీయోద్దీన్, వెన్నం లక్ష్మారెడ్డి, ఎండి.హరుణ్, బానోత్ ప్రసాద్, పెండ్యాల శ్రీనివాస్, అప్పారావు, అన్వర్, హరీష్, రెహమాన్, ఉమర్‌ఖాద్రీ పాల్గొన్నారు.

విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలి

డీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మంద శశికుమార్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లా కేంద్రంలోని వివిధ కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్(డీఎస్‌యూ) జిల్లా అధ్యక్షుడు మంద శశికుమార్ అన్నారు. మహబూబాబాద్‌లో సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యనభ్యసించేందుకు వివిధ మండలాల నుంచి విద్యార్థినులు రావడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో శ్రీరాం, ఉష, రామకృష్ట, ఉపేందర్, గణేష్, రాజబాబు పాల్గొన్నారు.

సీపీఎస్‌తో ఉద్యోగులకు భద్రత కరువు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం(సీపీఎస్)తో ఉద్యోగులకు భద్రత కరువైందని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. నాగముని, జి. విజయ్‌కుమార్ అన్నారు. సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1ననిర్వహించబోయే చీకటిదినం పోస్టర్‌ను ఆదివారం మహబూబాబాద్‌లో పీఆర్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి సంకా బద్రినారాయణ, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వడ్లకొండ శ్రీనివాస్, జె.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శేషగిరిస్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీరన్న, అశోక్, సురేష్, తిరుపతి, శ్రీను, శ్రీధర్, యుగేందర్ పాల్గొన్నారు

సీపీఎస్ అంతం...జాక్టో పంతం

సీపీఎస్ అంతం..జాక్టో(జయింట్ యాక్షన్ కమిటీ అఫ్ టీచర్స్ అర్గనైజేషన్) పంతం అని జిల్లాలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించి, సీపీఎస్‌ను రద్దుచేయాలని, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా కృషిచేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలను అందచేయాలని నాయకులు సుధాకరచారి, నాగమునీ, జేత్‌రాం తెలిపారు.

జాగృతి యువత జిల్లా కో కన్వీనర్‌గా సురేందర్

తొర్రూరు: పట్టణ కేంద్రానికి చెందిన పంతం సురేందర్‌ను తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య జిల్లా కో కన్వీనర్‌గా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ విజయ్‌కుమార్, జిల్లా కన్వీనర్ గంధసిరి వేణు ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పంతం సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంతో పాటు యువతను చైతన్యవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకం కోసం సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బోధనేతర సిబ్బంది నియామకాలు పూర్తి

గంగారం: మండలానికి మంజూరైన కస్తూర్బాగాంధీ పాఠశాలలో బోధనేతర సిబ్బంది నియామకాల ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది. ఈ నియామకాల వ్యవహారంలో గ్రామ కమిటీకి అధికారులకు మధ్య వివాదంచోటు చేసుకున్న విషయం పాఠకులకు విదితమే. కాగా కలెక్టర్ ప్రీతీమీనా ఆదేశాల మేరకు తహసీల్దార్ మాదవపెద్ది వెంకటరెడ్డి చొరవతో నియామకాల వ్యవహారాన్ని సుఖాంతం చేశారు. హెడ్‌కుక్‌గా సిద్దిబోయిన రంజిత, సహాయకుక్‌గా జజ్జరి సౌజన్య, వాచ్‌ఉమెన్‌లుగా ఈసం సంధ్య, మొకాళ్లరమాదేవి, అటెండర్‌గా పర్శిక కోమల, స్వీపర్‌కమ్ స్కావెంజర్‌గా ఇర్పా విజయను అధికారులు ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసినట్లు ఆ పాఠశాల కన్వీనర్, గంగారం ఇన్‌చార్జ్ ఎంఈవో గుమ్మడి లక్ష్మీనారాయణ తెలిపారు.

వేతన వెతలు..

నాలుగు నెలలుగా అందని మెసెంజర్ల జీతాలు

కేసముద్రం : మండల విద్యా వనరుల కేంద్రంలో విధులు నిర్వహించే మెసెంజర్లకు నాలుగు నెలలుగా వేతనాలు అందడంలేదు. ఎమ్మార్సీల్లో ఉపాధ్యాయులకు లిఖితపూర్వక సమాచారం చేరవేయడంతోపాటు ఉపాధ్యాయులిచ్చే సమాచారాన్ని కార్యాలయానికి అందించడం వీరి ప్రధాన విధి. అయితే అటెండర్లు, నైట్ వాచ్‌మెన్, స్వీపర్ లేని చోట వారి విధులను సైతం మెసెంజర్లే చేస్తున్నారు. 2002 నుంచి 2009 వరకు ఎమ్మార్సీ నిధుల్లోంచి వేతనాలిస్తూ తాత్కాలికంగా నియమించారు. ఆ తర్వాత 2010 నుంచి సర్వశిక్షాభియాన్ నుంచి నెలకు రూ.2500 చొప్పున వేతనాలిస్తున్నారు. క్రమంగా పెంచుతూ 2014లో రూ.7,500 వేతనం ఉండగా ఆ తర్వాత 2016లో ఈ వేతనాన్ని రూ.8వేలకు పెంచారు. వేతనాలు ఈ ఏడాది మే నెల నుంచి రావాల్సిఉంది. దీంతో మెసెంజర్లు తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్నారు.

మెసెంజర్లకు ప్రభుత్వం నేరుగా వేతనాలివ్వకుండా మధ్యలో థర్డ్ పార్టీ ఏజెన్సీని ఏర్పాటు చేసింది. ఏజెన్సీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ వేతనాల్లో కోతలు విధించడం, ఆలస్యంగా ఇవ్వడం చేస్తున్నాయని మెసెంజర్లు ఆరోపిస్తున్నారు. అన్ని జిల్లాల్లో టీ-ఎస్ఎస్ఏ నుంచి వేతనాలు పొందుతుండగా మే నెల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ రూరల్ జిల్లా మినహా మిగతా మెసెంజర్లకు వేతనాలు రావడంలేదు. ఈ ఏడాది ఏప్రిల్‌తో ఒప్పందం ముగిసినా గతంలో ఉన్న ఏజెన్సీకే మళ్లీ మెసెంజర్ల వేతనాలను ఇవ్వాలనే ప్రయత్నాల్లో భాగంగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్, వరంగల్ అర్బన్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో వేతనాలను నిలిపివేసినట్లు మెసెంజర్లు చెబుతున్నారు. ఇప్పటికైనా ఏజెన్సీలు లేకుండా నేరుగా ప్రభుత్వం ద్వారా వేతనాలను జమ చేయాలని కోరుతున్నారు.

మధ్యవర్తి లేకుండా వేతనాలివ్వాలి



బానోత్ భిక్షపతి, మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేసముద్రం

ప్రభుత్వశాఖలో పనిచేస్తున్నాం. ప్రైవేటు ఏజెన్సీల నుంచి వేతనం ఇవ్వడం దారుణం. మధ్యవర్తులు లేకుండా వేతనాలు నేరుగా తమ ఖాతాల్లోకి ప్రభుత్వమే జమ చేయాలి.

ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంచంద్రునాయక్


రోడ్డుపై నిలిచిన నీళ్లను పరిశీలిస్తున్న రాంచంద్రునాయక్

కురవి : ఎన్నికల హామీలను అమలుచేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోత్ రాంచంద్రునాయక్ విమర్శించారు. ఆదివారం కురవి శివారు లింగ్యాతండా రోడ్డుపై నిలిచిన నీళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనతండాలను గ్రామపంచాయతీలుగా మారుస్తానన్న ప్రభుత్వం మాట తప్పిందన్నారు. అనేక తండాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని, సభ్యత్వ నమోదులో డోర్నకల్ నియోజకవర్గాన్ని ముందంజలో ఉంచాలన్నారు. ఇటీవల మృతి చెందిన ఎక్కటి మల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. అస్వస్థతకు గురైన మేక దామోదర్‌రెడ్డి, శ్రీరాం జగన్నాథంను పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అవిరె మోహన్‌రావు, వద్దుల ఉపేందర్‌రెడ్డి, మూడు శ్రీను, బోడ శ్రీను, చిన్నం గణేష్, వెంకటేశ్వర్లు, బాదావత్ వీరన్న, గుగులోత్ శంకర్‌నాయక్, భట్టునాయక్, డీ.ఎస్.జగదీశ్వర్ పాల్గొన్నారు.

కీర్తనరెడ్డికి ఉత్తమ సాహిత్య పురస్కారం



మహబూబాబాద్ ఎడ్యుకేషన్: పట్టణ కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, కవయిత్రి, మానుకోట రచయితల సంఘం(మరసం) మహిళా కార్యదర్శి సంకేపల్లి కీర్తనరెడ్డి ఉత్తమ సాహిత్య పురస్కారానికి ఎంపికైనట్లు మరసం జిల్లా ఉపాధ్యక్షులు సంకేపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం తెలిపారు. పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహులు రావు బహదూర్ గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలుగు సాహిత్యంలో రాణించిన వారికి ఇచ్చే అవార్డుకు కీర్తనరెడ్డి రచించిన జీవన వీణ ఎంపిక అయినట్లు గిడుగు రామ్మూర్తి పౌండేషన్ చైర్మన్ కాంతికృష్ణ తెలిపారని ఆయన వెల్లడించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్యహాల్‌లో ఈ నెల 29న హైకోర్టు న్యాయమూర్తి చల్లా కోదండరాం చేతులమీదుగా పురస్కారం అందుకోనున్నట్లు తెలిపారు.

ఇష్టపడి చదవాలి


ఫ్రెషర్స్‌డే వేడుకల్లో మాట్లాడుతున్న తక్కెళ్ల పల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : విద్యార్థులు ఇష్టపడి చదవాలని విజ్ఞానభారతీ విద్యాసంస్థల కరస్పాండెంట్ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మహబూబాబాద్‌లోని గౌతమి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆదివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య ఉన్నతస్థాయికి ఎదిగేందుకు కీలకమన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకుని మంచి ఉద్యోగం సంపాదించాలన్నారు. 2008-10 సంవత్సరాల్లో ఇంటర్ పూర్తి చేసి ప్రస్తుతం ఖమ్మం విద్యుత్‌శాఖలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థిని సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ తక్కెళ్లపల్లి సంధ్యారాణి, ప్రిన్సిపాల్‌లు రవికుమార్, గౌస్ పాషా, నవీన్‌రావు, అధ్యాపకులు సత్యనారాయణ, ఉపేందర్, శ్రీనివాస్, అన్నమయ్య, శ్రీపాల్‌రెడ్డి, ఆచార్య, సతీష్, కృష్ణమాచారి పాల్గొన్నారు.

నేలవంచలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి

గూడూరు: మండలంలోని మట్టెవాడ, నేలవంచ అటవీ ప్రాంతంలో అపార ఖనిజ సంపద ఉందని, ఈ ప్రాంతంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని తుడుందెబ్బ డివిజన్ నాయకుడు కొట్టెం ముఖర్జీ అన్నారు. గూడూరులో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీల మనోభావాలను గుర్తించి బయ్యారంలో కాకుండా నేలవంచలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలోనాగేశ్వర్‌రావు, అశోక్, రమేష్, రామారావు పాల్గొన్నారు.

నేటి ముట్టడిని విజయవంతం చేయాలి

నెల్లికుదురు : మండల సమాఖ్యలో పనిచేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని సోమవారం నిర్వహించే హైదారాబాద్ సెర్ప్ కార్యాలయ ముట్టడికి తరలి రావాలని ఆసంఘం జిల్లా నాయకుడు ములకలపల్లి నరేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

మునిసిపాలిటీని నందన వనంగా తీర్చిదిద్దుతాం

మహబూబాబాద్ టౌన్: పట్టణంలో విరివిగా మొక్కలు నాటి మునిసిపాలిటీని నందనవనంగా తీర్చిదిద్దుదామని జీవవైవిధ్య యాజమాన్య కమిటీ సభ్యుడు దైద వెంకన్న అన్నారు. ఆదివారం నెల్లికుదురు మండలం శ్రీరామగిరికి చెందిన వారికి 200 మొక్కలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 వరకు పట్టణంలోని 28 వార్డుల్లో మొక్కలు నాటుతామన్నారు. సందకృష్ణ, బాస్కర్, రవీందర్, గౌస్‌పాషా, ఖాజా, శ్రీను, మాధవి, రాధ పాల్గొన్నారు.

మున్నేరు జలాలను కాపాడాలి


మహబూబాబాద్ మున్నేరువాగును సందర్శించి మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ డోలి సత్యనారాయణ

జేఏసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్ : పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే మున్నేరువాగు నీరు వృథాగా పోతున్నాయని చెక్‌డ్యాం ఎత్తును పెంచి నీటిని కాపాడాలని జేఏసీ జిల్లా చైర్మన్ డోలి సత్యనారాయణ కోరారు. జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం మున్నేరువాగు చెక్‌డ్యాంపై నుంచి వృథాగా పోతున్న నీటిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తలాపున మున్నేరు ఉన్నప్పటికి ప్రతి వేసవిలో పట్టణ ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారన్నారు. 2014 ఎన్నికల సమయంలో స్వయంగా ప్రస్తుత ముఖ్యమంత్రి మానుకోట ప్రజల దాహార్తిని తీరుస్తానని హామీనిచ్చి నెరవేర్చలేదన్నారు. రూ. 9కోట్లతో చెక్‌డ్యాం నిర్మిస్తానన్న స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదన కూడ అమలుకు నోచుకోలేదన్నారు.

కార్యక్రమంలో పిల్లి సుధాకర్, చుంచు శ్రీశైలం, బుర్ర గోవర్ధన్, గుగ్గిళ్ల పీరయ్య, కుమార్, బెజ్జం ఐలేష్, మైస నాగయ్య, భూక్య సత్యనారాయణ పాల్గొన్నారు.

సోమక్క ఆశయాలను కొనసాగించాలి


బైస సోమక్క సంతాప సభలో మాట్లాడుతున్న విజయసారథి

నెల్లికుదురు : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు బైస సోమక్క ఆశయాలను కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి అన్నారు. మండలంలోని మునిగలవీడు గ్రామంలో ఆదివారం సోమక్క సంతాప సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధపోరాటంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బైస కట్టమల్లు సోమక్క దంపతులు పోరాటాలు నిర్వహించి పేద ప్రజల పక్షాన నిలిచారన్నారు.కార్యక్రమంలో గడ్డి వీరభద్రం, చిర్ర వెంకన్న, తూటి వెంకట్‌రెడ్డి, బైసలింగయ్య, స్వామి, బత్తిని రాములు. స్వర్గం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ రాష్ట్ర కార్యదర్శిగా ప్రమోద్



డోర్నకల్ : మండలంలోని చిలుకోడు గ్రామశివారు పకీరాతండాలో హెచ్ఎంగా పనిచేస్తున్న ప్రమోద్‌కుమార్ తెలంగాణ టీచర్స్ సంఘం(టీటీయూ) రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయ్యారు. ఈ మేరకు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మహిపాల్‌రెడ్డి ఆదివారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు.

నెల రోజులుగా మూతపడిన విశ్రాంతి భవనం


మూత పడిన విశ్రాంతి భవనం

నెల్లికుదురు : నెల్లికుదురు విశ్రాంతి భవనంలో సిబ్బంది లేకపోవడంతో నెలరోజులుగా తెరుచుకోవడం లేదు. దీంతో విశ్రాంతి భవనం చెత్తాచెదారంతో నిండిపోయింది. వీవీపీలు, ప్రజాప్రతినిధులు విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులకు గ్రామస్థులు సమాచారం అందించిన స్పందించడం లేదు. ఇప్పటికైన సిబ్బందిని నియమించి విశ్రాంతి భవనంను తెరిపించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'అతిథి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

తొర్రూరు: ఆదర్శ పాఠశాలల్లో గెస్ట్ టీచర్లుగా పని చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ రెగ్యూలర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ నెలకు రూ.7500 చెల్లించడంతో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం గెస్టు టీచర్లకు నెలకు రూ.25వేల వేతనం అందించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గతంలో వేతనాలు పెంచుతామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు ఎస్.కె.షరీఫ్, రమేష్, నవీన్, నజీమా సుల్తాన్, హేమలత, విజయ్, స్వప్న, రాణి, స్రవంతి, సురేష్, శంకర్ పాల్గొన్నారు.

'మదర్ థెరిస్సా స్ఫూర్తితో మెలగాలి'

చిన్నగూడూరు: పాశ్చాత్య సంస్కృతిని వదిలి మదర్‌థెరిస్సా స్ఫూర్తితో సామాజిక సేవలో ముందుకు సాగాలని దాశరథి గ్రంథాలయం చైర్మన్ మీర్జా మోషిన్ బేగ్ అన్నారు. ఆదివారం థెరిస్సా 107వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సేవ భావాన్ని అలవర్చుకుని థెరిస్సా మార్గంలో నడవాలన్నారు.

'సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో పాల్గొనాలి'

మరిపెడ: సెప్టెంబర్1న సీపీఎస్ ఉద్యోగులు అందరూ సామూహిక సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో జరిగే పాత పెన్షన్ సాధన దీక్షలో పాల్గొనాలని టీఎస్ సీపీఎస్ఈఏ మండల శాఖ అధ్యక్షుడు దోమల లింగయ్య పిలుపునిచ్చారు. మరిపెడలో ఆయన మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ తర్వాత నియమితులైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానం కొనసాగించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి లింగాల మహేష్, రంజిత్‌కుమార్, నాగరాజు, కరుణాకర్, నగేష్, జయపాల్, లెనిన్, బాలు పాల్గొన్నారు.

'పెరుక కులస్థులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి'

తొర్రూరు: సెప్టెంబర్ 2న పట్టణ కేంద్రంలోని సాయిరాం జూనియర్ కళాశాలలో పెరుక సంఘం జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు పెరుక సంఘం ఉమ్మడి జిల్లా ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సంగని మల్లీశ్వర్ తెలిపారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో బీసీల్లో పెరుకలు అత్యంత వెనుకబడి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. నూతనంగా జిల్లాలు ఏర్పడిన తరువాత అన్ని జిల్లాల్లో కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 2న తొర్రూరులో నిర్వహించనున్న జిల్లా కమిటీ ఎన్నికలకు భారీ సంఖ్యలో పెరుక కులస్థులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ చింతం లక్ష్మీ నారాయణ, శ్రీధర్ల ఈశ్వర్‌కుమార్, దొంగరి శంకర్, భరత్‌బాబు, డి.శ్రీనివాస్, ఎల్.రమేష్, సుధీర్, వెంకన్న, ఉపేందర్, భిక్షపతి, కృష్ణమూర్తి, పుల్లయ్య పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

● డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ: అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని ఎల్లంపేట గ్రామంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నం పరబహ్మ స్వరూపమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తాళ్లపల్లి రాణిశ్రీవాస్, మండల కో-ఆప్షన్ సభ్యుడు యమ్డీ ఆయూబ్‌పాషా, సర్పంచ్ సుజాతదేవేందర్ పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

చిన్నగూడూరు: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు పలు మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఉగ్గంపల్లిలో జరిగిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు డీఎస్.రవిచంద్ర, టీఆర్ఎస్ నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి, గంట్ల సుధకర్ రెడ్డి, మరిపెడ ఉప సర్పంచ్ గంట్ల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో...

దంతాలపల్లి: మండల కేంద్రంలో శ్రీచైతన్య పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా దురుసోజు పూర్ణచారి ఆదివారం మహాఅన్నదాన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ కిషోర్, పద్మశాలి సంఘం నాయకులు సోమేశ్వర్, శ్రీనువాస్, శ్రీరాంసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో...

నర్సింహులపేట: నవరాత్రి దుర్గా యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణనాథుని సన్నిధిలో డొనికని జంపన, మైదం మల్లయ్య ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శారద, ఉప సర్పంచ్ డొనికని రామన్న, ఎంపీటీసీ సుకన్య, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్, పుప్పాల రవీందర్, లక్ష్మణ్, మందుల ఎల్లయ్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించుకోవాలి : ఎస్సై

తొర్రూరు: మండలంలోని గుర్తూరు గ్రామంలో ఆదివారం గ్రామస్థులకు పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై డి.రమణమూర్తి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని కోరారు. గ్రామస్థుల కోరిక మేరకు హరితహారంలో భాగంగా దానిమ్మ, ఉసిరి, మునగ మొక్కలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ మేరుగు ప్రకాశ్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్లు సత్యనారాయణ, వెంకన్న, ఈజీఎస్ ఎఫ్ఏ వెంకట్రామనర్సయ్య, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

'అప్ అండ్ డౌన్ నేతలు విమర్శలు మానుకోవాలి'

చిన్నగూడూరు: ఎమ్మెల్యే రెడ్యానాయక్ మారుమూల గిరిజన తండాలో నివాసం ఉంటూ నియోజవర్గ ప్రజలకు సేవ చేస్తున్నారని కేసముద్రం మార్కెట్ డైరక్టర్ మన్న చన్నయ్య, టీఆర్ఎస్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు కరె ధారసింగ్ అన్నారు. కాంగ్రెస్ నాయకుడు రాంచంద్రునాయక్ పట్టణం నుంచి ఆప్‌అండ్‌డౌన్ చేస్తూ రాజకీయ పబ్బం కోసం ఎమ్మెల్యేపై అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారన్నారు.సమావేశంలో అనంతగిరి నాగన్న, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

డోర్నకల్‌లో కాంగ్రెస్ జెండాను ఎగుర వేస్తాం

కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి రాంచందర్‌నాయక్

దంతాలపల్లి: డోర్నకల్ నియోజక వర్గం కాంగ్రెస్‌కు కంచుకోటని, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగుర వేస్తామని డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోతు రాంచందర్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 సంవత్సరాలు డోర్నకల్ ప్రజలు రెడ్యానాయక్‌కే ఓట్లేసినా ఫలితం లేదన్నారు. నియోజకవర్గంలోని గిరిజనులకు సరైన న్యాయం జరగలేదన్నారు. ప్రతీ తండాల్లో తారు రోడ్డు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, సీసీ రోడ్డు సైడ్ కాల్వ పనులు లేకపోవడంతో సీజనల్ వ్యాధులు వస్తున్నాయన్నారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఎస్సారెస్పీ కెనాల్ పూర్తి స్థాయిలో పనులు కాకపోవడంతో సాగునీటిని అందించడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారన్నారు. రెడ్యానాయక్ హయంలో దళారులే బాగుపడ్డారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుగులోతు భట్టునాయక్, నాయకులు శంకర్, రాములునాయక్, నర్సయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాంచందర్‌నాయక్

ఆత్మహత్యలు వద్దు...

మరిపెడ: విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దని తల్లిదండ్రుల ప్రేమే ముద్దని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ సమస్యలు వస్తాయ్..పోతాయ్ మరీ ప్రాణం మాత్రం రాదన్నారు. దేశ భవిష్యత్ యువత పైనే ఆధారపడి ఉందన్నారు. యువత చిన్న, చిన్న సమస్యలకు సతమతమై ఒత్తిడికి లోనై జీవితంపై నిరాశ నిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకోవడం విచారకరమన్నారు. ఆధునిక జీవన శైలిలో మనిషి తరుచూ తీవ్రమైన ఒత్తిళ్ల లోనవతున్నాడన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మనోధైర్యాన్ని కలిగించి జీవితంలో ముందు అడుగు వేసేలా సంకల్పించాలన్నారు. సమావేశంలో బిక్షానాయక్, శ్రీను, పెద్దబోయిన ఐలమల్లు, ఉప్పలయ్య, భూక్య వెంకన్న, శ్యామ్,వినోద్, జగదీష్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ : ఎస్సై

కొమ్ములవంచలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నర్సింహులపేట: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఇంచార్జి ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో కబడ్డీ అసోసియేషన్ గ్రామ కమిటీ ఆద్వర్యంలో ఆదివారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని గుర్తు చేశారు. గ్రామీణ క్రీడలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ లాంటి క్రీడలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు ఉందన్నారు. క్రీడల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు రావడంతో పాటు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శారధ, కబడ్డీ అసోసియేషన్ కమిటీ సభ్యులు తోట సురేష్, పీఏసీఎస్ చైర్మన్ మైదం దేవేందర్, ఉప సర్పంచ్ పటేల్ రామన్న, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఇన్‌చార్జి ఎస్సై

మాజీ సర్పంచ్ మృతి

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టి గూడెంలో ఆదివారం మాజీ సర్పంచ్ బానోతు బిచ్చానాయక్(85) అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృత దేహానికి డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి రాంచందర్‌నాయక్ నివాళు లర్పించి ఆయన సేవలను కొనియాడారు.



బిచ్చానాయక్ మృతదేహం

'జంగా' పరామర్శ

తొర్రూరు: మండలంలోని చెర్లపాలెం, తొర్రూరు గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను డీసీసీబీ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. చెర్లపాలెంలో రాగిరి వెంకటయ్య, జి.జమున, తొర్రూరులో మంగళపల్లి సోమయ్య, మంగళపల్లి యాకయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో కె. నిరంజన్‌రెడ్డి, మోత్కూరి రవీంద్రచారి, గుండాల నర్సయ్య, చెవిటిసధాకర్ పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

తొర్రూరు: సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) నాయకులు కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలో సెప్టెంబర్ 1న పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.వినోద్‌రెడ్డి, ఎస్.ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు ప్రకటించడంతో పాటు పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కొలుపుల శ్రీనివాస్, కుమార్, భిక్షపతి, ఐలయ్య, వీరన్న, స్వామి, సురేష్, వెంకన్న, సైదులు, రంజిత్ పాల్గొన్నారు.



తొర్రూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూఎస్‌పీసీ నాయకులు

'జాక్టో ఆందోళనను విజయవంతం చేయాలి'

తొర్రూరు: కాంట్రిబ్యూషన్ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి (జాక్టో) ఆందోళనను విజయవంతం చేయాలని ఆయా సంఘాల నాయకులు కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందించడం, సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు కొనసాగించడం, పింఛన్ విద్రోహ దినంగా పాటించాలని కోరారు. సమావేశంలో జాక్టో నాయకులు సుధాకరాచారి, నరేందర్, రామ్, యాకయ్య, విజయ్‌కుమార్, తిరుమలేష్, శ్రీనివాస్, దర్గయ్య, రమేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.



ఉసురుమనిపిస్తున్న పెసర..!



తోటలోనే వదిలేసిన పెసర పంట

చిన్నగూడూరు: పెసర రైతుల పరిస్థితి ఉసురుమనిపిస్తోంది. వరుసగా కురుస్తున్న ముసురు వర్షాలతో పలు రకాల తెగుళ్ల సోకి పంట చేతికి దక్కని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ ప్రారంభంలో ఎంతో ఆశపడి సాగు చేసినా పంట మాత్రం తీయలేకపోతున్నారు. ఈ ఏడాది గణనీయంగా సాగు విస్తీర్ణం తగ్గింది. ముసుర్ల ప్రభావంతో పెసర కనీసం ఏరుకునే పరిస్థితి కూడా లేదని రైతులు వాపోతున్నారు.

పెసర సాగుతో లక్షల్లో నష్టం : రైతు బుచ్చిరెడ్డి



పెసర సాగుతో ఈ ఏడాది రైతులకు లక్షల్లో నష్టం వాటిల్లింది. ఆదునుకు వర్షలు పడకపోగా కొద్దిపాటి చేతికందుతున్న పెసర ముసుర్ల ప్రభావంతో నేలపాలైంది. ప్రభుత్వం పెసర రైతులను ఆదుకోవాలి.

గ్రీవెన్స్‌సెల్‌కు హాజరు కాని అధికారులకు మెమోలు జారీ

డోర్నకల్ : తహసీల్దార్ కార్యాలయంలో జూలై 24న జరిగిన గ్రీవెన్స్ సెల్‌కు హాజరు కాని అధికారులకు మెమోలు జారీ చేశారు. ఆ రోజు జరిగిన గ్రీవెన్స్‌కు ఎంపీడీవో చలపతి, అటవీశాఖ అధికారి సత్తయ్య, వ్యవసాయ అధికారి పద్మజతో పాటు వివిధ శాఖలకు చెందినమరో 18 మంది అధికారులు హాజరు కాలేదు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆగస్టు 21న అధికారులకు నోటీసులు జారీ చేసి వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసిట్లు తహసీల్దార్ తెలిపారు.

30న పీజీసెట్ రెండో దశ సర్టిఫికెట్ల పరిశీలన

● **వెబ్ ఆప్షన్స్ నమోదుకు అవకాశం**

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్): కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో ఈ విద్యా సంవత్సరానికి 2017-18 పీజీ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈ నెల 30న సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ ఉంటుందని అలాగే వెబ్ అప్షన్స్ నమోదుకు అవకాశం ఉందని కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకటయ్య, డాక్టర్ టి.రాజ కొమురయ్య తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల ప్రక్రియలో అనివార్య కారణాలవల్ల సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకాని వారు రెండో దశ సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరు కావాలన్నారు. మొదటి దశలో జరిగిన కౌన్సెలింగ్‌లో విద్యార్థులు ఈ నెల 30 నుంచి సెప్టెంబర్ 3వ వరకు మళ్లీ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: అర్జున్‌రెడ్డి
ఎస్-2 సినిమాస్: నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఫిదా, ఆనందో బ్రహ్మ, వివేకం, వీఐపీ- 2, అర్జున్‌రెడ్డి
వెంకట్రామ: డీజే దువ్వాడజగన్నాథం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్క్రీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్క్రీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవిమాల్:లై,జయ జానకి నాయక
శ్రీదేవిమాల్: ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ, వివేకం, అర్జున్‌రెడ్డి
శ్రీదేవిమాల్: నేనే రాజు నేనే మంత్రి, వీఐపీ-2

కాజీపేట

భవాని: అర్జున్‌రెడ్డి
శాంభవి: వీఐపీ-2

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : వివేకం
వెంకట్రామ : అర్జున్‌రెడ్డి
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : నేనే రాజు నేనే మంత్రి

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : అర్జున్‌రెడ్డి
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : వివేకం

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కివస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'పేదలందరికీ డబుల్‌బెడ్‌రూమ్ పథకాన్ని అమలు చేయాలి'

గార్ల : పేదలందరికీ డబుల్‌బెడ్‌రూమ్ పథకాన్ని అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవన్‌లో ఆదివారం జరిగిన సంఘం మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటానికి సమాయత్తం కావాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలను ఉధృతం చేయాలని, సెప్టెంబర్ 9న మానుకోటలో టీ-మాస్ నిర్వహించే సభకు కదలి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కె. రామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, చింత ఎల్లయ్య, గిరి, శ్రీను, శంకర్ వెంకన్న, పాల్గొన్నారు.

ఘనంగా ఉత్తమ్ ఓమా ధర్మ్

దస్‌లక్షణ్ పండుగ ప్రారంభం

జైన భగవానుడికి ప్రత్యేక పూజలు

గార్ల : జైన మతస్థుల ఆరాధ్య దైవమైన జైనభగవానుడి దస్‌లక్షణ్ పర్వదిన వేడుకలు గార్లలో కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. ఆదివారం మొదటిరోజు ఉత్తమ్ ఓమా ధర్మ్‌ను(దయగుణం కోసం) భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పది రోజుల పాటు జరుపుకునే ఈ వేడుకలకు గార్ల జైన మందిరం ముస్తాబైంది. స్థానిక జైన మందిరంలో తెల్లవారు జామునే ఆరంభమైన జైన భగవానుడి ప్రత్యేక పూజల్లో జైనులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. పది రోజుల పాటు సాగే ప్రత్యేక పూజల్లో భక్తులు తమకు దయా, ప్రేమ, జాలివంటి సుగుణాలు ప్రసాదించాలని కోరుతూ తొలిరోజు ఉత్తమ్ ఓం ధర్మమ్ నిర్వహిస్తారు. రెండవ రోజున తమలో అహంకారం, ఈర్ష్యా, ద్వేషాలు దరిచేరకుండా చూడాలని ఉత్తమ్ మార్ధే ధర్మ్ పటిస్తారు. అదే విధంగా మూడవ రోజున ఆర్‌జే ధర్మ్, నాల్గవ రోజున ఉత్తమ్ సత్య ధర్మ్, ఐదవ రోజున ఉత్తమ్ సాబ్ దర్మ్ నిర్వహిస్తారు. చివరి రోజున ఉత్తమ్ దర్మ్ బ్రహ్మచర్య కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ వేడుకలు జరిగే పది రోజుల పాటు జైన భక్తులు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తారు. పదవ రోజున జైన భగవానుడికి శోభయాత్ర నిర్వహిస్తారు. తొలిరోజు పూజలో గార్ల జైన సమాజ్ కమిటీ సభ్యులు మహేందర్‌జైన్, మహావీర్ జైన్, రూప్‌చందర్ మహావీర్‌జైన్, విమల్ జైన్, అశోక్ జైన్, విపుల్‌జైన్, నతీన్ జైన్, వినోద్ జైన్, ఇందిరా జైన్, శోభా జైన్, పవన్ జైన్ పాల్గొన్నారు.



గార్ల జైన్ మందిరంలో శాంతి జైన్‌భగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జైన మతస్థులు

డోర్నకల్‌లో...

డోర్నకల్ : డోర్నకల్‌లో జైన్‌మతస్థులు అత్యంత పవిత్రంగా జరుపుకునే దస్ లక్ష్మణ్‌పర్వ(పదిరోజుల ఉపవాస దీక్ష) భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక మెయిన్ బజారులో ఆదినాథ్ భగవాన్ మందిరంలో తెల్లవారుజామునుంచే జైన్ మార్వాడీలు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తి గీతాలు ఆలపించారు. దస్ లక్ష్మణ్ పర్వ్ సందర్భంగా కొంతమంది జైన్ మార్వాడీ మహిళలు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోకుండ కఠోరమైన ఉపవాస దీక్షలు చేస్తారు.

దళితకాలనీకి కాలి నడకే శరణ్యం

సీసీ రోడ్లు లేని వైనం



జీవంచిపల్లి దళిత కాలనీలో రోడ్ల దుస్థితి

గార్ల: మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న జీవంచిపల్లి దళితకాలనీలో నేటికి రోడ్లు లేవంటే నమ్మశక్యం కాదు. కాలిబాటలే ఆ దళితవాసులకు శరణ్యంగా మారాయి. ఏడుపదులు దాటిన నేటి స్వతంత్ర భారతంలో నేటికి దళిత కాలనీలు వివక్షతకు గురవుతున్నాయనేందుకు ఇవే సజీవ సాక్షాలుగా మారుతున్నాయి. మంగళవారం గార్లలో జరిగిన ఉపాధి హామి ఓపెన్ ఫోరంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గిన్నారపు మురళి జీవంచిపల్లి దళిత కాలనీలో రోడ్ల దుస్థితిని అధికారుల దృష్టికి తెచ్చేందుకు ఫోటోలను ప్రదర్శించారు. దళిత వాడల్లో ఉపాధి పనులు చేపట్టాలని నిబంధనలు నిర్ధేశిస్తున్నా అధికారులు ప్రజా ప్రతినిదులు వివక్షత ఇంకా కొనసాగిస్తున్నారని మురళి ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైన దళిత కాలనీలకు రోడ్లు వేస్తారా లేదా చెప్పాలని నిలదీశారు. మురళికి అఖిలపక్ష నాయకులు కే శ్రీనివాస్, గిరిప్రసాద్, జే వెంకన్న, బిక్కునాయక్‌లు మద్దతు పలికారు. ఇందుకు స్పందించి ఏపీడీ లక్ష్మనస్వామి వచ్చే ఉపాధి యాక్షన్ ప్లాన్‌లో జీవంచిపల్లిలో ఫార్మషన్ రోడ్లు వేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో అనురాధను ఆదేశించారు.

తండ్రి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం



శేరిపురంలో మందులు పంపిణీ చేస్తున్న ఎస్సై వంశీధర్

గార్ల : గార్ల మండల పరిధిలోని శేరిపురంలో సూత్రపు దూడయ్య జ్ఞాపకార్థం కుమారులు ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ పూర్ణచందర్ రోగులకు పరీక్షలు నిర్వహించగా వారికి ఎస్సై వంశీధర్ చేతుల మీదుగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సుమారు వంద మందికి పైగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిషన్, ఎంపీటీసీ సోనా, మనోహార్, శ్రీనివాస్, జయశంకర్, రాజు, వర్షిత, పాల్గొన్నారు.

నేడు ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడల ఎంపికలు

కురవి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్‌జీఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో కురవి మండలస్థాయి క్రీడల సెలక్షన్స్ ఈనెల 29న నిర్వహిస్తామని ఎంఈవో వివేకానంద, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మోడెం కృష్ణ తెలిపారు. అండర్-14 విభాగంలో 1-1-2004లోపు జన్మించి 51కేజీల లోపు బరువు ఉన్నవారు, అండర్-17 విభాగంలో 1-1-2001లోపు జన్మించి 57కేజీల బరువు ఉన్నవారు ఈ ఎంపికలకు హాజరు కావచ్చునని పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు హాజరు కావచ్చునన్నారు. పూర్తి వివరాలకు 9059539944 నంబర్‌లో సంప్రదించాన్నారు.

30న డోర్నకల్ జడ్పీఎస్ఎస్‌లో...

డోర్నకల్ : డోర్నకల్ జడ్పీఎస్ఎస్‌లో 30న మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్‌గేమ్స్ పోటీలను నిర్వహించనున్నట్లు డోర్నకల్ ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ సెక్రటరీ గొర్రె ఇమ్మానియేల్ ఆదివారం తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగాల్లోని బాలబాలికలకు ఖో-ఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఆధార్ జీరాక్స్, స్టడీ సర్టిఫికేట్ తీసుకుని క్రీడా పోటీలకు హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9912101532 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సలీమాకు గార్లలో ఘన స్వాగతం

గార్ల : తెలంగాణలో హరితహారం విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టిన నేను సైతం స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సలీమాకు ఆదివారం గార్లలో ఘన స్వాగతం లభించింది. స్థానిక నెహ్రూ సెంటర్‌లో సర్పంచ్ లక్ష్మన్‌నాయక్, ఎస్సై సీహెచ్ వంశీధర్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుభాని, నాగరాజు, కోటేశ్వరావు పాల్గొన్నారు.

గంగారంలో ముమ్మరంగా వరినాట్లు



గంగారం మండలంలో నాట్లు వేస్తున్న గిరిజన మహిళలు

గంగారం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా గంగారం మండలంలో విస్తారంగా కురిసిన వర్షాలకు పలు గ్రామాల్లో వరినాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. మండల వ్యాప్తంగా అధికశాతం ఆరుతడి పంట మొక్కజొన్నమీదనే ఆధారపడి సాగు ప్రారంభించిన గిరిజన రైతులు చెరువుల కిందమాత్రమే వరిసాగు చేస్తున్నారు. కాగా లోతట్టు ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గిరిజన రైతులు ముమ్మరంగా వరినాట్లు ప్రారంభించటంతో స్థానికులకు కూలీల డిమాండ్ పెరిగి కొరత ఏర్పడింది.

తెలంగాణ సాయుధ పోరాట యోధుడి మృతి

డోర్నకల్ : డోర్నకల్ గొల్ల బజారుకు చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కాసల మల్లయ్య (92)అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లయ్య ముఖ్య భూమిక పోషించారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కుమార్తెలు ఉన్నారు.

గార్లలో అన్నదాన కార్యక్రమం

గార్ల : గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని గార్ల గౌడ సంఘం బజారులో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మన్‌నాయక్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికచింతన వలన మనశ్శాంతి, ఏకాగ్రత పెరుగుతోందని అన్నారు. యువత ఆధ్యాత్మికతో పాటు సంఘసేవా, సామాజిక సేవకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఇల్లందు ఏఎంసీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, మండా శ్రీనివాస్ , టి శ్రీనివాస్ గౌడ్, మహేందర్‌జైన్, రవీందర్, పాల్గొన్నారు.

మోదుగులగూడెంలో...

కురవి : కురవి మోదుగులగూడెంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఐలు నరహరి, అయోధ్య, హరీష్, నాగేష్, నరేష్, గణేష్, రాంచంద్రు, అనీల్, శ్రీను, రమేష్, ఉప్పలయ్య, శరత్, రవి, రత్నాకర్‌రెడ్డి, వీరన్న, సారయ్య, ఉమేష్ పాల్గొన్నారు.

'సకాలంలో మత్స్య కార్మికులకు చేపలు అందించాలి'

కురవి : మత్స కార్మికులకు సకాలంలో ప్రభుత్వం నిర్ణయించిన రేటుకు చేపలు అందించాలని కురవి మండల మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ బస్నబోయిన వెంకన్న, ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి రొయ్యల నాగేశ్వర్‌రావులు అన్నారు. ఈ మేరకు కురవి ఎంపీడీవో విజయలక్ష్మికి ఆదివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తి జీవనాధారంగా చేసుకుని జీవించే మత్సకార్మికుల జీవనోపాధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోల్కొండ వీరన్న, పొన్నెబోయిన సురేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గిరిజన సంఘం మండల అధ్యక్షుడిగా కోబల్

డోర్నకల్ :డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడిగా డోర్నకల్ మండలం గొల్లచెర్ల గ్రామశివారు లింబ్యాతండాకు చెందిన బానోత్ కోబల్‌నాయక్‌ను నియమించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్‌నాయక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోతు రాంచంద్రునాయక్, జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ధరంసోత్ బిక్నానాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

టీజేవైఎఫ్ నియోజకవర్గ కన్వీనర్‌గా వినోద్

కురవి : తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య నియోజకవర్గ కన్వీనర్‌గా దుడ్డెల వినోద్‌ను నియమిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ గంధసిరి వేణు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాగృతి జిల్లా కన్వీనర్ గునిగంటి కమలాకర్, టీజేవైఎఫ్ జిల్లా కన్వీనర్ వేణులకు కృతజ్ఞతలు తెలిపారు. జాగృతిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

'జంగా'పై విమర్శలు మానుకోవాలి

తొర్రూరు : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డిపై మండల టీఆర్ఎస్ నాయకులు అర్థరహిత విమర్శలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎం.రవీంద్ర చారి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కె.నిరంజన్‌రెడ్డి కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ టీడీపీలో గెలిచిన ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావ అధికార టీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటికి పదవీకి ఎందుకు రాజీనామా చేయలేదనడం తప్పు ఎలా అవుతుందన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో కొనసాగే నాయకులకు జంగాను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఇప్పటికైనా అర్ధరహిత విమర్శలు మానుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు చెవిటి సదాకర్, చిత్తలూరి శ్రీనివాస్, తాళ్లపల్లి భిక్షం, సురేష్, సంజీవ, శ్రీనివాస్, రాజు, సోమరాజశేఖర్ పాల్గొన్నారు.

కాకతీయ విశ్వవిద్యాలయం.. ఓరుగల్లు మణిదీపం



కాకతీయ విశ్వవిద్యాలయం - ముఖ్యాంశాలు

ఆవిర్భావం	: 1976 ఆగస్టు 19		
అంతకుముందున్న స్థాయి	: 1967లో ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సెంటర్‌గా కేయూ ఉండేది.		
1986 వరకు	: కేయూ పరిధిలో వరంగల్ నగరంలో మూడు కళాశాలలు మాత్రమే ఉండేవి.		
1986 నుంచి	: వరంగల్‌తో పాటు ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోని డిగ్రీ, పీజీ, సాంకేతిక, ప్రాచ్యవిద్యా కళాశాలన్నీ కేయూ పరిధిలోకి చేరాయి.		
క్యాంపస్ విస్తీర్ణం	: 650 ఎకరాలు		
పరిధిలోని కాలేజీలు	: కేయూ కింద 18 కాన్‌స్టిట్యూంట్ కాలేజీలు, 485 అనుబంధ కళాశాలలు		
ఫ్యాకల్టీలు	: ఆర్ట్స్, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, లా, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, సైన్స్ అండ్ సోషల్ సైన్సెస్		
బోధనా విభాగాలు	: 25		
సాప్ డిపార్ట్‌మెంట్లు	: 15		
అధ్యయన కేంద్రాలు	:డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ స్టడీస్ సెంటర్, ఉమెన్ స్టడీస్ సెంటర్, తెలంగాణ స్టడీస్ సెంటర్, కాకతీయ అధ్యయన కేంద్రం.		
కోచింగ్ కేంద్రాలు	: సెల్ట్(సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్), నెట్ సెల్ (ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం రెమెడియల్ కోచింగ్), ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇండియన్ సివిల్ సర్వీసు పరీక్షలు రాసేందుకు శిక్షణా కేంద్రం ఉన్నాయి.		
బోధనా సిబ్బంది	: 169	బోధనేతర సిబ్బంది	: 444
విద్యార్థుల సంఖ్య	: 2.25 లక్షలు	విదేశీ విద్యార్థులు:	112(11 దేశాలు)
స్కాలర్స్ సంఖ్య	: 1200		

- హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఎల్ఎల్ఎం నుంచి మిమిక్రీ దాకా 'దూరవిద్య'లో..

కేయూ దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో ఎన్నెన్నో కోర్సులు అందిస్తోంది. ప్రస్తుతం ఉన్న డిప్లొమా కోర్సుల్లో మిమిక్రీ, కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లిష్, సీఎల్ఐఎస్సీ, కంప్యూటర్ అప్లికేషన్స్, డ్రాయింగ్, వెబ్ డిజైనింగ్, బ్యూటిఫికేషన్, ట్యాలీ, నెట్ ప్రోగ్రామింగ్, డ్రాయింగ్, డీటీపీ, పీజీడీసీఏ, పీజీడీబీఎం, పీజీడీడీఎం ఉన్నాయి. దూరవిద్యా కేంద్రం అందిస్తున్న ఇతర కోర్సుల్లో సంస్కృతం, సోషియాలజీ, హెచ్ఆర్ఎం, రూరల్ డెవలప్‌మెంట్, ఎంఎస్‌డబ్ల్యు, ఎంఏ, ఎమ్మెస్సీ, ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, ఎంసీజే, ఎల్ఎల్ఎం, ఎంబీఏ(రెగ్యులర్), ఎంసీఏ(రెగ్యులర్), ఎంఈడీ, బీసీజే, బీఈడీ, బీఎల్ఐఎస్సీ, ఎంఎస్సీ, సైకాలజీ, బీఏ, బీబీఎం, బీకాం(కంప్యూటర్స్) ఉన్నాయి.

నేడే 'న్యాక్' ఆగమనం



అడిగడిగో చదువుల కోవెల..
ఓరుగల్లు గడ్డపై ప్రసరించిన
విలువల వెన్నెల..
1976 ఆగస్టు 19న
తెలంగాణ మెడిసెను మిలమిల..
కేయూ ఆవిర్భావంతో
కూసింది చైతన్య కోయిల..
నాలుగు దశాబ్దాల సేవతో
దక్కింది 'న్యాక్' ఏ గ్రేడ్ కళ..
ఇక 'ఏ ప్లస్ గ్రేడ్'
సొంతమైతే వర్సిటీలో
వసతుల తళతళ..

- నేటి నుంచి కేయూలో నాక్ బృందం పర్యటన
- ముస్తాబైన వర్సిటీ క్యాంపస్
- సకల విభాగాలు సర్వ సన్నద్ధం

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్)

నేటి నుంచి మూడు రోజుల పాటు న్యాక్(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రెడిటేషన్ కౌన్సిల్) బృందం కేయూలో పర్యటించనుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ఎన్‌సీ గౌతం నేతృత్వంలోని న్యాక్ బృందం కేయూ విద్యాబోధనా ప్రమాణాలు, మౌలిక వసతులపై వివరాలు సేకరించనుంది. కాగా, బృందం సభ్యులు ఆదివారమే వరంగల్‌కు చేరుకున్నారు. సోమవారం ఉదయం 9 గంటల సమయంలో కేయూ వీసీ ఆర్.సాయన్న వర్సిటీ గత ఐదేళ్లలో సాధించిన ప్రగతిపై నివేదికను న్యాక్ బృందానికి అందిస్తారు. అనంతరం నాక్ సభ్యులు బృందాలుగా విడిపోయి కేయూలోని వివిధ విభాగాలను సందర్శిస్తారు. పుర ప్రముఖులు, పేరెంట్స్, పూర్వ విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని ముఖాముఖిగా కలుసుకుని అభిప్రాయాలన ౦ సేకరిస్తారు. క్రీడా విభాగం, గ్రంథాలయం, అధ్యయన కేంద్రాలు, ఎన్ఎస్ఎస్, ఫారిన్ రిలేషన్స్ విభాగం, యూనివర్సిటీ హెల్త్ సెంటర్లు, హాస్టల్స్‌ను సందర్శిస్తారు.

బృందం సభ్యులు వీరే..

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ఎన్‌సీ గౌతం నేతృత్వం వహిస్తున్న న్యాక్ బృందంలో ఉన్న సభ్యులు వీరే..

- **గౌతం సన్యాల్ :** దుర్గాపూర్ ఎస్ఐటీ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న ఈయన న్యాక్ బృందం కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.
- **కన్హయ్య అహూజ:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉన్న అహల్య విశ్వవిద్యాలయం సోషల్‌సైన్సెస్ విభాగాధిపతి
- **ఏవీ సింగ్ మద్నావత్ :** జైపాల్ యూనివర్సిటీ ఆఫ్ రాజస్థాన్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి
- **సీహెచ్‌పీ పాండే :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రాం మనోహర్ లోహియా అవధ్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం డీన్
- **సంజీవ్ పురి :** చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్
- **వైకే గుప్తా :** ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మకాలజీ ప్రొఫెసర్

30న సెనేట్ హాల్‌లో కీలక సమావేశం

న్యాక్ బృందం పర్యటన సందర్భంగా సోమవారం సాయంత్రం కేయూ ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 30న సాయంత్రం కేయూ సెనేట్‌హాల్‌లో జరిగే సమావేశంలో నాక్ బృందం తమ నివేదికను వీసీకి అందిస్తుంది. గతంలో 2009లో న్యాక్ కేయూకు ఏ గ్రేడ్ ఇచ్చింది. ఈనేపథ్యంలో వర్సిటీ ఉద్యోగులంతా ఉదయం 9గంటలకు విధులకు హాజరుకావాలని కేయూ రిజిస్ట్రార్ సూచించారు. ఉద్యోగులు సెలవుపై వెళ్లరాదని, తమ తమ విభాగాలకు అందుబాటులో ఉండాలన్నారు.

ముస్తాబైన క్యాంపస్..

న్యాక్ మూడు రోజుల పర్యటన కోసం క్యాంపస్ ముస్తాబైంది. అన్ని విభాగాలను సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన రోడ్డుకు ఇరువైపుల రంగు రంగుల జెండాలను ఆవిష్కరించారు. అన్ని విభాగాల హెడ్‌లు తమ ప్రజెంటేషన్ ప్రిపరేషన్‌ను ముమ్మరంగా ప్రిపేరయ్యారు. క్యాంపస్‌లో ఇప్పటికే వర్సిటీ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణతో పీటీపీ ప్రజెంటేషన్ సిద్ధం చేశారు. కేయూ రిజిస్ట్రార్ న్యాక్ బృందం పర్యటన షెడ్యూల్‌ను ఆయా అధికారులకు ఇచ్చారు.

కేయూ పీజీ విద్యార్థులకు 'ఆరోగ్యమస్తు'

- రెండేళ్లకు రూ.65కే రూ.3 లక్షల ప్రమాద బీమా
- కేయూ, శాతవాహన వర్సిటీల పరిధిలో వర్తింపు
- విద్యార్థుల సంక్షేమార్థం సరికొత్త పథకం
- మల్టీపర్పస్ కార్డుల జారీకి సన్నాహాలు

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్): కాకతీయ యూనివర్సిటీ పీజీ విద్యార్థులకు రూ.65కే రెండేళ్ల పాటు ప్రమాదబీమా కల్పించనున్నారు. వర్సిటీ ఉన్నతాధికారులు, అడ్మిషన్ల అధికారుల ప్రత్యేక చొరవతో ఈ పథకం అమల్లోకి రానుంది. కాకతీయ యూనివర్సిటీతో పాటు, కరీంనగర్‌లోని శాతవాహన వర్సిటీ విద్యార్థులకూ పథకాన్ని వర్తింపజేయనున్నారు. విద్యార్థులకు సంబంధించిన పూర్తి సమాచారంతో మల్టీ పర్పస్ ఐడెంటింటీ కార్డులను అందించనున్నారు. న్యూఢిల్లీలోని హెల్త్‌గ్రూప్ అనే బీమా సంస్థ ఆధ్వర్యంలో ఈ సౌకర్యం లభిస్తోంది. దీని ద్వారా కేయూ, శాతవాహన వర్సిటీల్లో దాదాపు 14వేల మందికి లబ్ధి చేకూరనుంది. ప్రమాదంలో చనిపోతే రూ.3 లక్షలు, అంగవైకల్యం పొందితే డాక్టర్ల సిఫార్సుల మేరకు డబ్బులు బాధిత విద్యార్థుల కుటుంబాలకు అందుతాయి. అడ్మిషన్ల సమయంలో అడ్మిషన్ ఫీజుతో కలిపి గ్రూప్ ఇన్స్యూరెన్స్ కోసం రూ.65 సేకరించి, జమచేస్తారు. కేయూలో చదువుతూ ప్రమాదవశాత్తు పలువురు విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు కేయూ వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న, అడ్మిషన్ల డైరక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్‌లు ఈ పథకాన్ని రూపొందించారు. త్వరలో ఎంఫిల్, పీహెచ్‌డీ విద్యార్థులకూ ఇన్సూరెన్స్ కల్పించనున్నారు.

న్యాక్ మార్కులు దక్కే అవకాశం

నేటి నుంచి మూడు రోజుల పాటు న్యాక్ బృందం కేయూలో పర్యటించనుంది. స్టూడెంట్ వెల్ఫేర్ స్కీం కింద విద్యార్థులకు అందిస్తున్న ప్రమాద బీమా సౌకర్యం గురించి తెలుసుకోనుంది. ఈ పథకం వర్సిటీకి న్యాక్ నుంచి మార్కులు సంపాదించి పెట్టే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు.

విద్యార్థులకు ఆదుకొనే సంకల్పంతోనే..

ఆపదలో ఉన్న విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలనే సంకల్పంతోనే కేయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న నిర్ణయం మేరకు విద్యార్థులకు గ్రూప్ ఇన్స్యూరెన్స్ కల్పించాం. న్యాక్‌లో దీనికి ప్రత్యేక గుర్తింపు దక్కుతుందని భావిస్తున్నాం.

- ప్రొఫెసర్ వి.రవీందర్, కేయూ అడ్మిషన్ల విభాగం డైరెక్టర్



మహాముత్తారం మండలంలో గుడుంబా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు(ఫైల్)

నడిరేయిలో.. నల్లదందా

- అర్ధరాత్రి నల్లబెల్లం ఎగుమతి, దిగుమతులు • పోలీసుల కళ్లుగప్పి రవాణా
- వరంగల్, మంథని కేంద్రంగా వ్యాపారుల కార్యకలాపాలు
- జయశంకర్ జిల్లాకు రోజూ 3 లారీల లోడ్..
- గుడుంబా తయారీదారులకు బెల్లం మాఫియా అండదండలు

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

అర్ధరాత్రి.. ఈ పదం వినగానే గుర్తుకొచ్చేది చిమ్మ చీకటి.. నిశ్శబ్దం రాజ్యమేలే సమయం.. తమ దందా సరిగ్గా ఆ సమయంలోనే మొదలవుతుంది అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు నల్లబెల్లం వ్యాపారులు. జయశంకర్ జిల్లాలోకి కొబ్బరిబోండాలు, ఇతరత్రా సరుకుల మాటున నల్లబెల్లం లోడ్ లారీలు, డీసీఎంలలో వస్తోంది, పోతోంది.. రాత్రివేళ పోలీసుల పెట్రోలింగ్ వాహనాల తాకిడి తగ్గగానే నల్లబెల్లం ఎగుమతి, దిగుమతి దర్జాగా జరిగిపోతోంది.. ఈవిషయం కొందరు ఎక్సైజ్ అధికారులకు తెలిసినా మూగనోము పట్టినట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం.

జయశంకర్ జిల్లాలో బెల్లం దందా మళ్లీ మొదలైంది. గుట్టుచప్పుడు కాకుండా బెల్లం మాఫియా బేరం సాగిస్తోంది. జిల్లాకు వరంగల్ నగరం నుంచి రోజూ మూడు లారీల నల్లబెల్లం దిగుమతి అవుతున్నట్లు తెలుస్తోంది. గుడుంబా అమ్మకాలు, తయారీపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడంతో వ్యవహారం ఒకింత సద్దుమణిగినట్లే కనిపించింది. తాజాగా రెండు నెలల క్రితమే బెల్లం వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా నల్లబెల్లం దందాకు తెరతీశారు. బెరుకులేకుండా ఏటూరునాగారం ఏజెన్సీ పరిధిలోని తండాలకు, మైదాన ప్రాంతాల్లోని పలు గ్రామాలకు నల్లబెల్లాన్ని సరఫరా చేస్తూ, జేబులు నింపుకుంటున్నారు.

అలా కొంటున్నారు.. ఇలా అమ్ముతున్నారు..

- వ్యాపారులు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల నుంచి బెల్లాన్ని క్వింటాలుకు రూ.3వేలకు కొంటున్నారు.
- జయశంకర్ జిల్లాలో రూ.6వేల నుంచి రూ.8వేల మధ్య ధరతో విక్రయిస్తున్నారు.
- లారీలు, డీసీఎంలలో కొబ్బరిబోండాలు, ఇతర నిత్యావసరాలతో కలిపి నల్లబెల్లాన్ని తరలిస్తున్నట్లు సమాచారం.
- పోలీసులు రాత్రి 11 గంటల వరకు పెట్రోలింగ్ చేసి స్టేషన్ ముఖం పట్టగానే బెల్లం మాఫియా రోడ్డెక్కి తమ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.
- లారీ నల్లబెల్లం విక్రయిస్తే వ్యాపారులకు సుమారు రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షల లాభం వస్తోంది.
- ఇతర రాష్ట్రాల నుంచి బెల్లాన్ని వరంగల్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉన్న గోదాములకు తరలించి, నిల్వ చేస్తున్నారు.
- వరంగల్‌లోని గోదాముల నుంచి పరకాల, ఏటూరు నాగారం, ములుగు, పస్రా ప్రాంతాల్లోని తమ ఏజెంట్ల వద్దకు నల్లబెల్లం లోడ్‌ను పంపిస్తున్నారు.
- భూపాలపల్లి, రేగొండ, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల, గణపురం మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన గుడుంబా తయారీదారులకు నేరుగా వరంగల్ నుంచి నల్లబెల్లం లోడ్‌ను పంపిస్తున్నారు వ్యాపారులు.
- పెద్దపల్లి జిల్లా మంథని నుంచి కూడా కాటారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్, మహాముత్తారం మండలాలకు బెల్లం దిగుమతి అవుతున్నట్లు సమాచారం.
- చిట్యాల, గోవిందరావుపేట, మంగపేట, మల్హర్ మండలాల్లో గుడుంబా తయారీ, అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.



గుడుంబా తయారీ కేంద్రంపై దాడి చేసిన పోలీసులు(ఫైల్)

తనిఖీల ఊసేది?

గుడుంబా తయారీ మానేసిన వారికి, పునరావాసం కింద ప్రభుత్వం రూ.2లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. అయినా చాలామందిలో మార్పు రావడం లేదు. తాము గుడుంబా దందా చేస్తే అంతకంటే ఎక్కువే సంపాదిస్తామన్నట్లుగా వ్యవహరిస్తున్నారు పలువురు. నల్లబెల్లం వ్యాపారులే గుడుంబా తయారీదారులకు అండగా నిలిచి ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించిన దాఖలాలు తక్కువే. నల్లబెల్లం నిల్వ కేంద్రాల సమాచారాన్ని సేకరించి, ఆయా రహస్య గోదాములను సీజ్ చేసిన సందర్భాలూ అరుదే. ఇప్పటికైనా ఆ దిశగా అడుగేయాలి.

జైలు నిర్మాణ ప్రతిపాదన

'ఉనికి'లో ఉన్నట్టా లేనట్టా?

- ఉనికిచర్లలో సెంట్రల్ జైలు నిర్మాణం దిశగా పడని అడుగులు
- సాక్ష్యాత్తూ జైళ్లశాఖ డీజీ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించినా ఫలితం శూన్యం

ధర్మసాగర్(వరంగల్ అర్బన్ జిల్లా) : ఉనికిచర్లలో సెంట్రల్ జైల్ నిర్మాణం జరుగుతుందా ? లేదా ? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. నగరంలోని సెంట్రల్ జైల్‌ను ఉనికిచర్లకు తరలించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు భూములను గుర్తించారు. ఈ క్రమంలో ఉనికిచర్ల 54వ డివిజన్‌లోని సర్వేనంబర్ 325లోని 118 ఎకరాల విస్తీర్ణంలోని స్థలాన్ని జైళ్ల శాఖ డీజీ గతంలో సందర్శించారు. అసైన్డ్ చేసిన భూమి జైలు నిర్మాణానికి అనుకూలంగా ఉందా లేదా అనేది క్షుణ్నంగా పరిశీలించారు. జైలు నిర్మాణానికి భూమి అనుకూలంగా ఉందంటూ నిర్ధారణ చేశారు. దీంతో ఆగమేఘాలపై రెవెన్యూ అధికారులతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు భూసర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి అందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా నగరానికి సమీపాన, జైల్ నిర్మాణానికి సరిపోయేంత భూమి ఉనికిచర్లలో ఉందని అధికారులు నివేదికలో ప్రస్తావించారు. ఇది జరిగి ఆరు నెలలు గడిచినా నేటికీ సెంట్రల్ జైల్ నిర్మాణం దిశగా అడుగులు పడలేదు. దీంతో జైలు నిర్మాణ ప్రతిపాదన ఉందా? రద్దవుతుందా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

టెక్స్‌టైల్ పార్క్ అన్నారు.. మొహం చాటేశారు..

గతంలో ధర్మసాగర్ మండలం ముప్పారం, దేవునూర్ గ్రామాలలో టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణానికి సుమారు రెండు గ్రామాలలో ప్రభుత్వ భూమిని గుర్తించారు. రెవెన్యూ అధికారి, కలెక్టర్ నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు. నెలల తరబడి జిల్లాలో ఉన్న రెవెన్యూ అధికారులతో ప్రత్యేక జీపీఎస్ సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. చివరకు.. టెక్స్‌టైల్ పార్క్‌ను ధర్మసాగర్ మండలం నుంచి గీసుకొండకు తరలించారు. ఇదే తరహాలో ఉనికిచర్లలో నిర్మించతల పెట్టిన సెంట్రల్ జైల్ తరలిపోతుందా? అనే సందేహం అలుముకుంది.



ఉనికిచర్లలో జైలు నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం

సిటిజన్ ఫోరం.. సేవా సైన్యం

- ప్రజా భాగస్వామిక చైతన్య వేదికగా కార్యక్రమాలు
- 2001 నుంచి లాభాపేక్ష లేని సేవలకు శ్రీకారం
- రాష్ట్ర జైళ్ల శాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ నేతృత్వంలో ఏర్పాటు
- నేడు నగరానికి ఐజీ రాక

సంగెం(వరంగల్ రూరల్ జిల్లా)

"ఒకే మాట, ఒకే వేదిక, ఒకే లక్ష్యం" నినాదంతో అడుగులేస్తూ.. సామాజిక రుగ్మతలను తరిమికొడుతూ.. ప్రజలు, అధికారులకు వారి బాధ్యతలను గుర్తుచేస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోంది సిటిజన్ ఫోరం. 2001లో ఆవిర్భవించిన నాటి నుంచి నేటిదాకా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోంది సంస్థ. జైళ్ల శాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఫోరంలో ఉత్సాహవంతులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తున్నారు.. వరంగల్ నగరంలో స్థానిక సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ సంపత్ నేతృత్వంలో రాజకీయ ప్రమేయం లేని ఎన్జీవోలు, విశ్రాంత ఉద్యోగులు, సామాజిక వేత్తలతో 2017 మేలో 40 మంది సభ్యులతో సిటిజన్ ఫోరం ఏర్పాటైంది. దీనికి నేడు ప్రతి మండలంలో, గ్రామాల్లో కనీసం 10 మందితో కమిటీలు ఉండటం విశేషం. ప్రజల నుంచి, ప్రభుత్వం నుంచి ప్రయోజనాన్ని ఆశించకుండా వీరు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.

బృహత్తర లక్ష్యాలివీ..

- గ్రామాల్లో బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించి, పాఠశాలకు వెళ్లే విధంగా ప్రోత్సహిస్తారు.
- అభాగ్యులను చేరదీసి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారు.
- మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యతలను సిటిజన్ ఫోరం గ్రామ కమిటీలకు అప్పగిస్తారు.
- వైద్య, విద్య లక్ష్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.
- యువతకు ఉపాధి మార్గాలపై అవగాహన కల్పిస్తారు.
- నెలకోసారి గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సమావేశం నిర్వహిస్తారు.

పర్యటన వివరాలివీ..

సిటిజన్ ఫోరం పనితీరుపై గ్రామ, మండల కమిటీలతో సమావేశం అయ్యేందుకు ఆ సంస్థ వ్యవస్థాపకుడు, జైళ్లశాఖ ఐజీ వినయ్‌కుమార్‌సింగ్ నేడు(సోమవారం) వరంగల్ నగరానికి వస్తున్నట్లు ఫోరం జిల్లా కమిటీ సభ్యులు బాలరాజు, మంజుల, రమాదేవి, మండల పరశురాములు, సుల్తానా,వీరభద్రరావు తెలిపారు. వరంగల్ నుంచి జయశంకర్ జిల్లా భూపాలపల్లిలో జరిగే సిటిజన్ ఫోరం సమావేశంలో ఆయన పాల్గొంటారు. అక్కడే రాత్రి బస చేసి, మంగళవారం ఉదయం వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాలలోని ఎన్ఆర్ఐ భవనంలో జరిగే సిటిజన్ ఫోరం సమావేశంలో ఐజీ పాల్గొంటారు. ఈసందర్భంగా సభ్యులకు పలు సూచనలు, సలహాలిస్తారు. సభ్యుల సలహాలను కూడా స్వీకరిస్తారు.

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.
- కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.
- బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన

జంతర్‌మంతర్ :

1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి





PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
Cinemax SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి
Cinemax AMEERPET - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
Cinemax SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
SVC మహాలక్ష్మీ 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారాహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట


నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK
నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మీ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్సోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30	SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis ATTAPUR అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న
బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN SHAH షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు

తొర్రూరు : ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు వారి సంక్షేమం కోసం నిధులను కేటాయించాలని ఇంటర్‌నేషనల్ వైశ్యఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్స్‌లో ఐవీఎఫ్ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 రాష్ట్రాల్లో ఐవీఎఫ్ పని చేస్తుందన్నారు. ఆర్యవైశ్యుల్లో అనేక మంది పేదలు ఉన్నారని అందరూ కోటీశ్వరులు కాదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలన్నారు. డబుల్ బెడ్‌రూం గృహాలు, కల్యాణ లక్ష్మి పథకాలను వర్తింప చేయాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 25లక్షల వరకు ఆర్యవైశ్యుల జనాభా ఉన్నప్పటికీ జనాభా ప్రకారం రాజకీయ వాటా లభించడం లేదన్నారు. త్వరలో హైదరాబాద్‌లో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆర్యవైశ్యులంతా సంఘటిత శక్తిగా ఎదగాలని కోరారు.

సమాజ సేవలో ముందుండాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు

ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందు నిలువాలని టీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు కోరారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకారం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకవెళ్తానని తెలిపారు. జిల్లాకు సంబంధించిన సమావేశం తొర్రూరులో భారీ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తమవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. కాగా, శ్రీధరాచారి కళాబృందం ఆధ్వర్యంలో ఆలపించిన గీతాలు పవువురిని ఆలోచింప చేశాయి.

కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తొర్రూరు డీఎస్పీ జి.రాజారత్నం, ఐవీఎఫ్ ఆల్‌ఇండియా సభ్యులు గట్టు మహేష్‌బాబు, మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మలిపెద్ది మేఘమాల, తొర్రూరు సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ ఎన్.కొమురయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ ఇమ్మడి లక్ష్మయ్య, నాయకులు రేవూరి సోమయ్య, వోలం సత్యనారాయణ, బుచ్చిలింగం, ఇమ్మడి రాంబాబు, వివిధ మండలాల నాయకులు, మహిళ నాయకులు పాల్గొన్నారు.

ఐవీఎఫ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ఇంటర్‌నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడుగా బిజ్జాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వల్లపు వెంకటేశ్వర్లు, కోశాధికారిగా మాదారపు వేణుగోపాల్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా బోనగిరి పద్మజా, ప్రధాన కార్యదర్శిగా బిజ్జాల రమాదేవి, కోశాధికారిగా కేశెట్టి లలిత, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడుగా ఆమాంచి దయాకర్, ప్రధాన కార్యదర్శిగా వెన్నాకుల సతీష్‌కుమార్, కోశాధికారిగా జి.హరీష్‌తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, ఇతర నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు.

జిల్లాలో కురుస్తున్న వర్షాలు

కొత్తగూడలో అత్యధికంగా 62.6 మిల్లీ మీటర్లు

మహబూబాబాద్ అగ్రికల్చర్: బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లాలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు కొత్తగూడ మండలంలో 62.6 మిల్లీ మీటర్ల భారీ వర్షం కురిసింది. గూడూరులో 9.2, తొర్రూరులో 7.8, కేసముద్రంలో 6.2, మహబూబాబాద్‌లో 5.2, కురవిలో 4.2 మిల్లీ మీటర్ల వర్షం కురవగా గంగారం, చిన్నగూడూరు, దంతాలపల్లి, పెద్దవంగరలో సాధారణ వర్షపాతం నమోదైంది. మిగతా మండలాల్లో మబ్బులు కమ్ముకున్నప్పటికీ చిన్నపాటి చినుకులు పడ్డాయి. ఇదిలా ఉండగా మహబూబాబాద్ జిల్లాలో నాలుగురోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఒక మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరిపెడ, కురవి, మహబూబాబాద్, డోర్నకల్, కొత్తగూడ, గార్ల, బయ్యారం, కేసముద్రం మండలాల్లో విరివిగా వర్షాలు కురుస్తుండగా గూడూరు, నెల్లికుదురు, నర్సింహులపేట, తొర్రూరు మండలాల్లో అడపదడపా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వర్షపు నీరు చెరువుల్లోకి చేరగా జలకళను సంతరించుకుంటున్నాయి.



కొత్తగూడలో కురుస్తున్న వర్షం

జిల్లా రెడ్ క్రాస్ సోసైటీ ఏర్పాటు



కలెక్టర్ కాంప్లెక్స్‌లో రెడ్ క్రాస్ కమిటీకి ప్రమాణ స్వీకారం చేయిస్తున్న డీఆర్వో

మహబూబాబాద్ టౌన్ : జిల్లా రెడ్ క్రాస్ సోసైటీ ఏర్పాటైంది. అవిభక్త వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న సోసైటీ సభ్యులచే కొత్త జిల్లా మానుకోట ఆవిర్భావం అనంతరం ఈ జిల్లా పరిధిలో తొలిసారిగా రెడ్ క్రాస్ సోసైటీ ఎన్నికల నిర్వాహణకు వారం కిందట డీఆర్వో రాంబాబు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆసక్తి ఉన్న సభ్యులు 10 మంది మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతినిధులుగా నామినేషన్ దాఖలు చేయాలని సూచించారు. దీంతో పి.వరప్రసాద్, డాక్టర్ బానోత్ నెహ్రూరాథోడ్, గంగారం తహసీల్దార్ మాధవపెద్ది వెంకట్‌రెడ్డి, డాక్టర్లు టి. జ్యోతేంద్రనాథ్, పాల్వాయి సౌజన్య, సీహెచ్. సూర్యకుమారితో పాటు రావుల రవిచందర్‌రెడ్డి, గొర్రె వెంకన్న, జువాజి భిక్షపతి, నవాబ్‌లు నామినేషన్‌లు వేశారు. పోటీ లేక పోవడంతో ఆదివారం కలెక్టర్ కాంప్లెక్స్‌లో డీఆర్వో డాక్టర్ రాంబాబు ఆయా నామినేషన్లను పరిశీలించి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం 15 నిమిషాల గడువు ఇచ్చి మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్ ఎన్నికల ప్రక్రియ చేపట్టారు. ఇందులో కూడ చైర్మన్‌గా పి. వరప్రసాద్, వైస్ చైర్మన్‌గా డాక్టర్ బానోత్ నెహ్రూరాథోడ్, ట్రెజరర్‌గా మాధవపెద్ది వెంకట్‌రెడ్డిలను మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ప్రతిపాదించి బలపర్చడంతో జిల్లా కమిటీ ఏర్పాటైందని ఎన్నికల అధికారి, డీఆర్వో రాంబాబు ప్రకటించారు. ఈ కమిటీ కాలపరిమితి మూడు సంవత్సరాలు ఉంటుంది. ప్రెసిడెంట్‌గా కలెక్టర్, వైస్ ప్రెసిడెంట్‌గా జాయింట్ కలెక్టర్‌లు వ్యవహరిస్తారు.

నేటి తొర్రూరు ప్రజావాణికి కలెక్టర్

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే ప్రజావాణి సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రీతి మీనా హాజరవుతున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నందున మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యలు తెలుపడానికి సకాలంలో హాజరు కావాలని కోరారు. మధ్యాహ్నం 2 గంటలకు అధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.